RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:65 MONDAY, AUGUST 3,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :65 సోమవారం, ఆగష్టు 3, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పాదయాత్రల నుంచి పబ్లిక్ సర్వీస్ వరకు... మారుతున్న రాజకీయాల కొత్త ఫార్ములా.!



**తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ:** ఒకప్పుడు రాజకీయాల్లో ప్రజల మనసు గెలవాలంటే పాదయాత్రే ప్రధాన ఆయుధంగా ఉండేది. వేల కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకోవడం ద్వారా నాయకులు తమ రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకునేవారు. కానీ కాలం మారుతోంది... రాజకీయ కమ్యూనికేషన్ కూడా మారుతోంది. ఇప్పుడు జాబ్ మేళాలు, మెడికల్ క్యాంపులు, మహిళా సమావేశాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ కావడం వంటి కొత్త పద్ధతులు రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంటు న్నాయి. మరి నిజం గానే పాదయాత్రల యుగానికి **మిగతా2లో**



## ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అనడమే కాంగ్రెస్ విధానమా?

### ఆ పార్టీ మెడలు ఎలా వంచుతారో రాహుల్ గుర్తుంచుకోవాలి.. ఆ బాధ్యత రాహుల్ గాంధీపై ఉంది..

**తెలంగాణ పత్రిక:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ఇంజినీర్లను 'క్రిమినల్ వేస్ట్' అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామెంట్స్‌పై ఈ లేఖ రాసినట్లు చెప్పుకొచ్చారు. ఒకవైపు భారతదేశ ఇంజినీర్లు ప్రపంచ కంపెనీలను నడుపుతుంటే, అంతరిక్షంలోకి రాకెట్లను పంపుతుంటే.. అలాంటి వారిని 'క్రిమినల్ వేస్ట్' అని రేవంత్‌రెడ్డి అనడం తగదని అన్నారు. దేశ ప్రగతికి పాటుపడుతూ లక్షల మందికి ఉద్యోగ ఉపాధిని అందిస్తున్న ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అని **మిగతా2లో**

## అంగరంగ వైభవంగా జరుగుతున్న లష్కర్ బోనాల జాతర

- లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..
- మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు
- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్
- ప్రభుత్వం తరఫున జగన్మాతకు పట్టువస్త్రాలు, బోనం సమర్పణ
- ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క

సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.






## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దాం

### బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలి..

**తెలంగాణ పత్రిక:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దామని తెలంగాణ మంత్రి సీతక్కవ్యాఖ్యానించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 'తల్లి పాలే శిశువుకు తొలి హక్కు.. తొలి టీకా' అని తెలిపారు. ఆదివారం హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు.

**వివరాలు2లో**

## ప్రభుత్వం తరఫున తొలి బోనం, పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం



**సికింద్రాబాద్‌లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన లష్కర్ బోనాలు**

**ఉజ్జయిని మహంకాళి ఆలయానికి తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు**

**భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు.. 1500 మందితో భారీ బందోబస్త్**

**తెలంగాణ పత్రిక:** సికింద్రాబాద్‌లో ప్రసిద్ధి చెందిన లష్కర్ బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించేందుకు ఇవాళ **మిగతా2లో**

## భూమికి ఆధార్ లాంటి 'భూధార్' నంబర్



- గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణ
- అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్న మంత్రి
- భూ అక్రమ లావాదేవీలపై త్వరలో ఫాస్ట్ ట్రాక్ విచారణ జరుపుతామని వెల్లడి
- ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో 'భూధార్' నంబర్ కేటాయిస్తామన్న పొంగులేటి
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధుల కొరత ఉండదని హామీ

2



## ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా లక్ష్యం

**తెలంగాణ పత్రిక:** ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ **మిగతా2లో**

## దేశంలో రుతుపవనాల వింత పోకడ..


### దేశంలో అసమానంగా విస్తరించిన రుతుపవనాలు

**జాతీయ స్థాయిలో 11 శాతం వర్షపాత లోటు నమోదు**

**పశ్చిమ భారత్‌లో దట్టమైన మేఘాలు.. ఉత్తరాదిన నిర్మలమైన ఆకాశం**

**ఉపగ్రహ చిత్రాల ద్వారా రుతుపవనాల వ్యత్యాసాన్ని చూపిన ఐఎండీ**

**ఆగస్టు 3 నుంచి ఉత్తర భారతంలో వర్షాలు మెరుగుపడే అవకాశం**



**తెలంగాణ పత్రిక:** దేశంలో నైరుతి రుతుపవనాలు విస్తరించినప్పటికీ, వాటి గమనం అసమానంగా, బలహీనంగా కొనసాగుతోంది. ఒకవైపు కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, మరోవైపు అనేక ప్రాంతాలు వర్షాల కోసం ఎదురుచూ స్తున్నాయి. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో వేడిమితో ఉక్కపోత పరిస్థితులు నెలకొన్నాయి. జాతీయ స్థాయిలో ఇప్పటివరకు 11 శాతం వర్షపాత లోటు నమోదైంది. ఈ పరిస్థితిని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), ఇస్రో సంయుక్తంగా పంపిన ఇన్శాట్-3 **మిగతా2లో**



2

## హైడ్రాకు వెల్లువెత్తిన ప్రజా మద్దతు..

- హైడ్రాకు సంఘీభావం తెలుపుతూ నగరంలో పలు సంక్షేమ సంఘాల ర్యాలీలు
- వరద కట్టడి, చెరువుల పరిరక్షణ చర్యలను స్వాగతించిన నగరవాసులు
- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కొనసాగించాలని విజ్ఞప్తి

## రాజకీయాల్లోకి 'కాక్రోచ్ జనతా పార్టీ'?



- రాజకీయ ప్రవేశంపై నిర్ణయం తీసుకోనున్న కాక్రోచ్ జనతా పార్టీ
- ఆగస్టు 5న అభిజీత్ దీప్కే నివాసంలో కీలక కోర్ కమిటీ సమావేశం
- నీట్ పేపర్ లీక్ నిరసనల విజయంతో ఉద్యమ సంస్థపై పెరిగిన అంచనాలు
- ఉద్యమంగానే కొనసాగాలా లేక పార్టీ పెట్టాలా అనే దానిపై స్పష్టత
- సమావేశం తర్వాత మీడియాకు వివరాలు వెల్లడించనున్న అభిజీత్ దీప్కే

2

# పాదయాత్రల నుంచి పబ్లిక్ సర్వీస్ వరకు... మారుతున్న రాజకీయాల కొత్త ఫార్ములా.!

ఇప్పుడు జాబ్ మేళాలు, మెడికల్ క్యాంపులు, మహిళా సమావేశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ కావడం వంటి కొత్త పద్ధతులు రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. మరి నిజంగానే పాదయాత్రల యుగానికి ప్రత్యామ్నాయం వచ్చిందా? తెలుగు రాష్ట్రాల్లో గత రెండు దశాబ్దాలుగా పాదయాత్రలు రాజకీయ విజయానికి కీలక వ్యూహంగా నిలిచాయి. 2003లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి చేపట్టిన పాదయాత్ర, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు నిర్వహించిన "వస్తున్నా మీ కోసం", వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన "ప్రజా సంకల్ప యాత్ర" వంటి కార్యక్రమాలు రాజకీయంగా పెద్ద మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడానికి ఇవి సమర్థమైన వేదికలుగా మారాయి. ఇప్పుడు ఎందుకు మారింది? అయితే ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియా విస్తరణతో నాయకుడు ఒక గ్రామంలో చేసిన కార్యక్రమం క్షణాల్లోనే లక్షల మందికి చేరుతోంది. దీంతో ప్రజలను కలవడానికి పాదయాత్ర ఒక్కటే మార్గం కాదనే భావన బలపడుతోంది. ఇక ప్రజల అంచనాల్లో కూడా మార్పు కనిపిస్తోంది. "ఎంత నడిచారు?" అనే ప్రశ్న కంటే "ఏం చేశారు?" అనే ప్రశ్నకు ఇప్పుడు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. ముఖ్యంగా యువత ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై నాయకుల చర్యలను గమనిస్తోంది. అందుకే రాజకీయ నాయకులు కూడా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నిరంతర ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

**కొత్త రాజకీయ ఆయుధాలు**

ఇటీవలి కాలంలో మెగా జాబ్ మేళాలు, ఉచిత వైద్య శిబిరాలు, మహిళా సంఘాలతో సమావేశాలు, రైతు అవగాహన సదస్సులు, స్కిల్ ట్రైనింగ్ క్యాంపులు, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు వంటి కార్యక్రమాలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. ఇవి ఏ ఒక్క పార్టీకి మాత్రమే పరిమితం కాకుండా వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు అమలు చేస్తున్న కార్యక్రమాలుగా మారుతున్నాయి. పెరుగుతున్న డిజిటల్ కమ్యూనికేషన్ అదే సమయంలో ప్రచార విధానంలో కూడా గణనీయమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు పోస్టర్లు, భారీ బహిరంగ సభలు ప్రధాన ప్రచార సాధనాలైతే, ఇప్పుడు రీల్స్, షార్ట్ వీడియోలు, లైవ్ స్ట్రీమింగ్, డిజిటల్ కమ్యూనికేషన్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. స్థానిక స్థాయిలో చిన్న సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలతో నిరంతర సంబంధాన్ని కొనసాగించే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. అయితే రాజకీయ విజయాన్ని ఒక్క అంశంతోనే ముడిపెట్టలేమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. పార్టీ బలం, అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, ఎన్నికల సమయంలో నెలకొనే రాజకీయ వాతావరణం వంటి అనేక అంశాలు కలిసి ఫలితాలను ప్రభావితం చేస్తాయి.

**భవిష్యత్ రాజకీయాలు!**

2029 ఎన్నికల్లో మరోసారి భారీ పాదయాత్రలే ప్రధాన అస్త్రంగా మారతాయా? లేక జాబ్ మేళాలు, సేవా కార్యక్రమాలు, డిజిటల్ కమ్యూనికేషన్, ప్రజలతో నిరంతర అనుబంధమే కొత్త రాజకీయ ఫార్ములాగా నిలుస్తుందా? దీనికి సమాధానం భవిష్యత్తులోనే తేలనుంది. అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది... ప్రజలతో అనుసంధానమయ్యే పద్ధతులు మారుతున్నాయి... వాటికి అనుగుణంగా రాజకీయాలు కూడా కొత్త రూపాన్ని సంతరించుకుంటున్నాయి.

# అంగరంగ వైభవంగా జరుగుతున్న లష్కర్ బోనాల జాతర

సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్ఎస్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. వారు కూడా అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అనడమే కాంగ్రెస్ విధానమా?

ఒకవైపు భారతదేశ ఇంజినీర్లు ప్రపంచ కంపెనీలను నడుపుతుంటే, అంతరిక్షంలోకి రాకెట్లను పంపుతుంటే.. అలాంటి వారిని 'క్రిమినల్ వేస్ట్' అని రేవంత్‌రెడ్డి అనడం తగదని అన్నారు. దేశ ప్రగతికి పాటుపడుతూ లక్షల మందికి ఉద్యోగ ఉపాధిని అందిస్తున్న ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అని ఎలా అంటారని ప్రశ్నించారు. సీఎం చేసిన కామెంట్స్‌పైన స్పందించాల్సిన నైతిక, రాజకీయ బాధ్యత రాహుల్ గాంధీపై ఉందని చెప్పుకొచ్చారు.

**ఆ పార్టీ మెడలు ఎలా వంచుతారో రాహుల్ గుర్తుంచుకోవాలి..**

రాహుల్ గాంధీ ఈ అంశంలో మౌనంగా ఉండటమంటే రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను సమర్థించినట్లేనని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డితో వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. యువత రేపటి భారతదేశ నిర్మాతలు అనే విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలని అన్నారు. యువతతో పెట్టుకుంటే ఏమైందో రాహుల్ గాంధీ నానమ్మకి, ఇందిరమ్మ ఎమర్జెన్సీ సమయంలో, యుపీఏ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలుసునని ప్రస్తావించారు. యువత తలుచుకుంటే ఆ పార్టీ మెడలు ఎలా వంచుతారో రాహుల్ గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ యువత ఓట్లు అడిగి వారిని మభ్యపెట్టిన రాహుల్ గాంధీకి తన నైతిక బాధ్యతను గుర్తు చేయడానికే ఈ లేఖ రాస్తున్నానని స్పష్టం చేశారు.

**ఆ బాధ్యత రాహుల్ గాంధీపై ఉంది..**

రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్స్‌పైన స్పందించాల్సిన నైతిక, రాజకీయ బాధ్యత రాహుల్ గాంధీపై ఉందని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, నైతికత, యువతకు దక్కాల్సిన గౌరవం వంటి అంశాలపైన మాట్లాడే అర్హత కోల్పోయారని విమర్శించారు. యువత గురించి రాహుల్ గాంధీ చెప్పే ఊకదంపుడు ప్రసంగాలకు భిన్నంగా రేవంత్‌రెడ్డి విద్యార్థులను, ఇంజినీర్లను, టీచర్లను క్రిమినల్ వేస్ట్ అంటున్నారని ప్రస్తావించారు. దేశ ప్రగతికి పాటుపడుతున్న ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అనడమే కాంగ్రెస్ పార్టీ విధానమా? అని ప్రశ్నించారు. తెలంగాణ యువత కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తున్న అడ్డమైన వ్యాఖ్యలను గమనిస్తోందని అన్నారు. రేవంత్‌రెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థులనే కాకుండా ఇంజినీరింగ్ టీచర్లను తప్పుగా మాట్లాడారని ధ్వజమెత్తారు. యువతపైన, విద్యార్థులపైన అడ్డగోలుగా నోరు పారేసుకోవడం రేవంత్‌రెడ్డికి అలవాటుగా మారిందని ఆగ్రహించారు. తెలంగాణ యువత ఆత్మగౌరవంపైన, ఆత్మవిశ్వాసంపైన రేవంత్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడు తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వం తరఫున తొలి బోనం, పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం

సికింద్రాబాద్‌లో ప్రసిద్ధి చెందిన లష్కర్ బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించేందుకు ఇవాళ తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. జై మహంకాళి నినాదాలతో సికింద్రాబాద్ వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి తొలి బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు పటిష్ఠమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాధారణ భక్తుల కోసం మూడు, బోనాలు సమర్పించే మహిళల కోసం రెండు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వీఐపీల కోసం మరో క్యూలైన్ సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక కేంద్రాలను కేటాయించగా, సుమారు 1500 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్త్ నిర్వహిస్తున్నారు. జాతరలో భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పిస్తుండగా, సోమవారం ఉదయం భవిష్యవాణి వినిపించే రంగం కార్యక్రమం జరగనుంది. ఆ తర్వాత ఏనుగు అంబారీపై అమ్మవారి ఘటాల ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు లష్కర్ బోనాల జాతర నేపథ్యంలో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నెల 4వ తేదీ ఉదయం వరకు ఆలయం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. జాతర ముగిసే వరకు పొగాకుబజార్, సుభాష్ రోడ్, జనరల్ బజార్ నుంచి మహంకాళి ఆలయానికి వెళ్లే దారులను మూసివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కర్బాలా క్రాస్‌రోడ్స్ వద్ద వాహనాలను రాణిగంజ్ వైపు మళ్లిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు రాణిగంజ్ క్రాస్‌రోడ్స్ నుంచి మినిస్టర్ రోడ్డు, గోపాలపురం లైన్ మీదుగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## భూమికి ఆధార్ లాంటి 'భూధార్' నంబర్

గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వేదికగా జరిగిన భూ అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. పేదల భూములను అక్రమంగా చేజిక్కించుకున్న వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ అక్రమాలపై త్వరలోనే ఫాస్ట్ ట్రాక్ విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలోని ధరణి వ్యవస్థ నుంచి ప్రస్తుత 'భూ భారతి' వరకు జరిగిన ప్రతి లావాదేవీని క్షుణ్ణంగా పరిశీలిస్తామని మంత్రి వివరించారు. తమ ప్రభుత్వం కొత్తగా ఒక్క అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితా (ప్రొహిబిటెడ్ లిస్ట్)లో చేర్చలేదని, గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన జాబితాపై ప్రస్తుతం సమగ్ర సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 276 గ్రామాల్లో భూముల రీ-సర్వే ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. భవిష్యత్తులో ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో విశిష్ట 'భూధార్' నంబర్‌ను కేటాయించనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. అసైన్డ్ భూముల సమస్యల శాశ్వత పరిష్కారానికి త్వరలోనే స్పష్టమైన, సమగ్రమైన విధానాన్ని తీసుకువస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. అదే సమయంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం రాజీపడబోదని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల విడుదల ఆలస్యమైనప్పటికీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు క్రమం తప్పకుండా చెల్లింపులు జరుపుతామని ఆయన భరోసా ఇచ్చారు. భూముల విలువ సవరణ అనంతరం రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం 10 నుంచి 20 శాతం మేర పెరిగిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా సుమారు రూ.18 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

## ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా లక్ష్యం

ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. కంచనపల్లి గ్రామాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తామని తెలిపారు. మూడేళ్లు నల్గొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వారానికి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దాం: మంత్రి సీతక్క

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దామని తెలంగాణ మంత్రి సీతక్కవ్యాఖ్యానించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 'తల్లి పాలే శిశువుకు తొలి హక్కు.. తొలి టీకా' అని తెలిపారు. ఆదివారం హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలి.. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. మొదటి 6 నెలలు కేవలం ఈ పాలే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలపై అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పాలపై ఉన్న అపోహలను తొలగిద్దామని తెలిపారు. ఆరోగ్యవంతమైన చిన్నారులే ఆరోగ్య తెలంగాణకు పునాది అని ఉద్ఘాటించారు. ప్రతి ఇంటికి 'తల్లి పాలే తొలి టీకా' సందేశం తీసుకెళ్లాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యంపై సమాజమంతా బాధ్యత తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.

## దేశంలో రుతుపవనాల వింత పోకడ..

వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, జూన్ 4 నుంచి ఇప్పటివరకు దేశంలో 446.3 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి బదులుగా కేవలం 395.5 మిల్లీమీటర్ల వర్షపాతమే నమోదైంది. ఉపగ్రహ చిత్రాల్లో పశ్చిమ, మధ్య భారతదేశంపై దట్టమైన మేఘాలు ఆవరించి ఉండగా, గంగా-సింధు మైదాన ప్రాంతాలైన ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో ఆకాశం నిర్మలంగా కనిపిస్తోంది. ప్రస్తుతం గుజరాత్, దాని పరిసర ప్రాంతాల్లో క్రియాశీలంగా ఉన్న వాతావరణ వ్యవస్థ కారణంగా అక్కడ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వాయువ్య భారతదేశంలో రుతుపవనాల కదలికలు బలహీనంగా ఉన్నాయి. అయితే, రుతుపవన ద్రోణి ఉత్తరం వైపు కదిలే అవకాశం ఉండటంతో రాబోయే రోజుల్లో ఉత్తరాది రాష్ట్రాల్లో పరిస్థితి మెరుగుపడొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఆదివారం (ఆగస్టు 2) నుంచి ఢిల్లీ, హర్యానా, పంజాబ్, యూపీల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 3 నుంచి 5 మధ్య వర్షాలు పుంజుకుని, 40 నుంచి 70 శాతం ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు (40-100 మి.మీ.) కురవొచ్చని తెలిపింది. మరోవైపు, దక్షిణ, మధ్య రాజస్థాన్‌లో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. మొత్తం మీద, కొన్ని పశ్చిమ ప్రాంతాలు వరదలతో సతమతమవుతుండగా, ఉత్తరాది ప్రాంతాలు విస్తారమైన వర్షాల కోసం ఇంకా ఎదురుచూస్తున్నాయి.

### రాజకీయాల్లోకి 'కాక్రోచ్ జనతా పార్టీ'?

లఆన్‌లైన్ వేదికగా యువతను సమీకరించి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఇప్పుడు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రాజకీయాల్లోకి ప్రవేశించాలా, లేక ఉద్యమ సంస్థగానే కొనసాగాలా అనే అంశంపై ఆగస్టు 5న తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకుడు, జెన్-జీ ఐకాన్‌గా గుర్తింపు పొందిన అభిజీత్ దీప్కే తన నివాసంలో కోర్ కమిటీ సభ్యులతో సమావేశం కానున్నారని విశ్వసనీయ వర్గాలు ఆదివారం తెలిపాయి. వివిధ రాష్ట్రాల్లోని మద్దతుదారుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయనున్నారు. సమావేశం ముగిసిన తర్వాత అభిజీత్ దీప్కే మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తారని పార్టీకి చెందిన ఒక ప్రతినిధి తెలిపారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిర్వహించిన నిరసన విజయవంతం కావడం, దాని ఫలితంగా అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో ఈ ఉద్యమ సంస్థపై అంచనాలు భారీగా పెరిగాయి.

## హైడ్రాకు వెల్లువెత్తిన ప్రజా మద్దతు..

హైదరాబాద్ నగరంలో వరద నివారణ, చెరువుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హైడ్రా'కు ప్రజా మద్దతు వెల్లువెత్తింది. ప్రభుత్వ నిర్ణయానికి మద్దతుగా, హైడ్రా పనితీరును ప్రశంసిస్తూ నగరంలోని పలు కాలనీల సంక్షేమ సంఘాలు ఆదివారం భారీ ర్యాలీలు నిర్వహించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేస్తూ, హైడ్రా కమిషనర్‌కు సంఘీభావం ప్రకటించాయి. అమీర్‌పేట, మధురానగర్, శ్రీనివాసనగర్ పరిసర ప్రాంతాల్లో శ్రీనివాస నగర్ వెస్ట్, వెంగల్ రావు నగర్, మధుర నగర్ సహా పదుల సంఖ్యలో కాలనీ సంక్షేమ సంఘాలు ఈ ర్యాలీలలో పాల్గొన్నాయి. హైడ్రాపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, ప్రభుత్వానికి తమ మద్దతును వీడియోల రూపంలో పంపించాయి. గత రెండేళ్లలో హైడ్రా సాధించిన విజయాలే ఈ మద్దతుకు కారణమని సంఘాల ప్రతినిధులు తెలిపారు. సుమారు 3325 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడటంతో పాటు, రూ. 1.50 లక్షల కోట్ల విలువైన ఆస్తులను పరిరక్షించిందని వారు ప్రశంసించారు. రెండు విడతల్లో 20 చెరువులను పునరుద్ధరించి ఆయా ప్రాంతాల్లో వరద ముప్పును శాశ్వతంగా తొలగించడాన్ని నగర ప్రజలు కళ్లారా చూస్తున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు 5 సెంటీమీటర్ల వర్షానికే అమీర్‌పేట, పరిసర ప్రాంతాలు నీట మునిగేవని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో హైడ్రా రంగంలోకి దిగిందని స్థానికులు గుర్తుచేశారు. జీహెచ్ఎంసీ, జలమండలి, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ వారం రోజుల్లోనే వరద సమస్యను పరిష్కరించిందని కొనియాడారు. కొంతమంది కబ్జాదారులు, వారికి సహకరించే నాయకులు తమ ఆటలు సాగకపోవడంతోనే సోషల్ మీడియాలో హైడ్రాపై బురద చల్లుతున్నారని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ హైడ్రాను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలోనే ఈ కార్యక్రమాలు కొనసాగాలని నినాదాలు చేశారు. ఇటీవల, హైడ్రా కమిషనర్ గా ఏవీ రంగనాథ్ ను తొలగించాలంటూ తెలంగాణ హైకోర్టు సంచలన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో, నేటి ప్రజా ర్యాలీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# దమ్మపేటలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపన

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 2

దమ్మపేట: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో నిర్వహించిన “హలో శుభోదయం” కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ప్రభుత్వ హామీల కమిటీ సభ్యుడిగా ఉన్న ఆయన, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన తొలి హామీని నెరవేరుస్తూ దమ్మపేట ఉప్పరబజార్‌లో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన మొదటి మాటను ఈ రోజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.





ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని క్రమం తప్పకుండా నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. అనంతరం “హలో శుభోదయం” కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో: ప్రజాప్రతినిధులు: దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, ఉపసర్పంచ్ ఆంగో శ్రీను, వార్డు సభ్యులు చాట్ల శ్రీను, పానుగంటి లక్ష్మణ్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు: వనమాల శ్రీనివాసరావు, యుగంధర్, రాంబాబు, చిట్టిబాబుతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తర్వాత జరిగిన బిల్లుల చెల్లింపులలో కోటి 70 లక్షల అవినీతి జరిగింది

-బిజెపి మున్సిపల్ కౌన్సిలర్లు కలెక్టర్కు వి నథి

కామారెడ్డి ,ఆగస్టు 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పడిన పాలకవర్గం అనంతరం జరిగిన బిల్లుల చెల్లింపులో అవకతవకలు జరిగాయని, ఈ విషయంలో అధికారులతో పాటు పాలకవర్గంలోని కొంత మంది చేతి వాటం చూయించారని వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కలిసి పిర్యాదు చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో నూతన పాలక వర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కామారెడ్డి మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి 5,92,91,364 ఖర్చు కాగా అందులో 75 బిల్లులు 1,13,14566 రూపాయల చెల్లింపు విషయంలో, అంతే కాకుండా ఎస్ డి ఆర్ ఎఫ్ సంబంధించిన 71,28,937 రూపాయలు ఖర్చు కా అందులో 5 బిల్లులకు గాను



59,86,353 రూపాయలు చెల్లింపుల విషయంలో అవకతవకలు జరిగినట్టుగా అనుమానం అందని వీటి విషయంలో సరియైన విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై, వాటి వెనక ఉన్న ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరడం జరిగిందని, ఈ విషయంలో సరియైన స్పందన రాకపోతే విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కి పిర్యాదు చేస్తామని అన్నారు.

# 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

-ఎన్ సి పి ఐ జిల్లా కారదర్శి జబ్బార్ పిలుపు

కామారెడ్డి ,ఆగస్టు 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై , బిజెపి అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ అఖిల భారత కిసాన్ సభ పిలుపు మేరకు 2026 ఆగస్టు 10న నిర్వహించనున్న దేశ వ్యాప్త “జైల్ భరో” కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కారదర్శి జబ్బార్ పిలుపునిచ్చారు. ఈ రోజు జిల్లా కార్యాలయంలో జరిగిన మూడు సంఘాల జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలుకు నోటిఫై చేస్తూ, కార్మికులు సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాసిందని,రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం, ‘హైర్ ౘ ఫైర్’ విధానాలు తీసుకురావడం, కనీస



వేతనాలు, సామాజిక భద్రతను పక్కనబెట్టడాన్ని తీవ్రంగా నిరసించారు. 4 లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోయి రైతులు దివాళా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా పంటల వ్యయంపై 50 శాతం కలిపి మద్దతు ధరలు ఇవ్వాలని, రుణవిమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని బడ్జెట్‌ను తగ్గించే కుట్రలను అడ్డుకోవాలని సూచించారు. వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు-2025ను ఉపసంహరించుకోవాలని, ఉచిత విద్యుత్ రద్దు కుట్రలను నిలిపివేయాలని, అలాగే ఆహార భద్రతా చట్టంలో పేదలకు నాణ్యమైన బియ్యం కోత విధింపు చర్యలను విరమించుకోవాలని స్పష్టం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన ‘క్విట్ ఇండియా’ ఉద్యమ స్ఫూర్తితో, కార్పొరేట్ పెట్టుబడిదారులు మరియు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఏకమై పోరాడాలని ఆయన కోరారు. ఆగస్టు 10న జరిగే జైల్ భరో ఆందోళనల్లో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక రైతు సంఘం జిల్లా అధ్యక్ష లు నరేందర్ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసిస్ట్, టిడఎస్ గ్రేడ్-డి పోస్ట్ ల భర్తీ కొరకు అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 2

సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఫార్మసిస్ట్ , టిడఎస్ గ్రేడ్-డి పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు , ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ ౘ పిజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. ఫార్మసిస్ట్, టిడఎస్ గ్రేడ్-డి ‘19’ఖాళీల కు గాను అర్హులయిన ‘203’ మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ‘196’మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష విజిలెన్స్ ౘ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ ౘ పిజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) ఈఈ ౘ ఆర్‌సి ఏ.జే.ఎం మురళీధర రావు ఏజివఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీధర రాజు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(పర్సనల్) ఈఈ & ఆర్‌సి ఏ.జే.ఎం మురళీధర రావు ఏజిరఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీధర రాజు, ఏజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ బి.సమ్మయ్య డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ఆఫీసర్స్ కే.రామకృష్ణ, ఎండి.హాషిం పాషా, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద ఇతర అధికారులు, విజిలెన్స్ ౘసెక్యూరిటీ సిబ్బంది, రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.ఖ2

# అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు



కామారెడ్డి, ఆగస్ట్ 2,(తెలంగాణ జిల్లా పత్రిక ప్రతినిధి)

కామా రె డ్డి పురపాలక సంఘం పరిధి లో ని లింగాపూర్ గ్రామంలో లో అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల దినోత్సవాన్ని నిర్వ హించారు. దీనిలో 9 వ 11 వ వార్డ్ కౌన్సిలర్లు బి.నరేందర్ రెడ్డి, కాసర్ల.రాణి శ్రీనివాస్ పాల్గొని తల్లి పాల విశిష్ఠతను తెలియ చేశారు. పుట్టిన బిడ్డ నుండి ఒక సంత్సరం అవస రమై తే 2 సంత్సరాలు కూడా పాలు ఇవ్వవచ్చు నని, తల్లిపా లు అమృతం తో సమానం అ ని సూచించారు,పిల్లల బరువు ను తుచినారు. ఈ కార్యక్రమం లో ఐ.ఏ హెచ్ పి.అధికారిణి శ్రావణి అంగన్వాడీ టీచర్ వైద్య ఉమారాణి,ఏ.ఎన్ఎం.కవిత,ఆశ వర్కర్ పి.జ్యోతి తల్లులు పాల్గొన్నారు.

# దోమకొండ మండలపద్మశాలి సంఘం అధ్యక్షుడు కి సన్మానం



కామారెడ్డి, ఆగస్టు 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అందే గణేష్ ను మండల కేంద్రానికి చెందిన లక్ష్మీనరసింహ సిండికేట్ సభ్యులు సన్మానించారు. ఆయనతోపాటు ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులు పాలకుర్తి శేఖర్లను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ సిండికేట్ అధ్యక్షుడు చెరుకు భూమేష్, ప్రతినిధులు చింతల నర్సింలు, క్రైరం కొండ రవి, శ్రీనివాస్, మెడికల్ శ్రీనివాస్, రమేష్, బత్తిని బాబు తదితరులు ఉన్నారు.

# బోనాల ఉత్సవాలను ప్రజలంతా సంతోషంతో జరుపు కోవాలి

-రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



కామారెడ్డి, ఆగస్టు 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బోనాల పండుగను ప్రజలంతా సంతోషాలతో జరుపుకోవాలని ప్రభుత్వ సలహాదారు షెడ్యూల్ ఆకాంక్షించారు.ఇందుకోసం ప్రభుత్వం పండగ నిర్వహణ కోసం ఆలయాలకు, బోనాల నిర్వహణ కమిటీలకు సాయం అందిస్తోందని చెప్పారు. హైదరాబాద్ బొగ్గులకుంట లో దేవాదాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆషాడ మాస బోనాల చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ రాష్ట్ర ప్రభుత్వం ఆషాడ మాస బోనాల నిమ్మితం 22 కోట్ల రూపాయలు మంజూరు చేయగా. మలక్ పేట్ నియోజకవర్గానికి 106 మందిరాలకు గాను 33 లక్షల రూపాయల చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మలక్ పేట్ నియోజకవర్గ ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు సంస్కృతి,సంప్రదాయాలను చాటి చెప్పేలా పండుగలను నిర్వహించుకోవాలని అన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ఉత్తమ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత



కామారెడ్డి ,ఆగస్టు 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో చదువుకున్న పెద్దోళ్ల వరుణ్ మండల స్థాయిలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి తథమ స్థానంలో నిలిచినందుకు దోమకొండ గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి కందిరవి 5 116 రూపాయలు వరుణ్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా రెండవసారి

-బైండ్ల సత్యనారాయణ నియామకం



పాపన్నపేట,ఆగస్టు 02:(తెలంగాణ పత్రిక)

భారతీయ జనతా పార్టీ (బీజేపీ)మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా రెండవసారి బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆయన ఆదివారం రోజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాపై నమ్మకం తో రెండవ సారి భాద్యతలు అప్పగించినందుకు పార్టీనీ మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేందుకు నావంతుగా కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.తన నియామకంనకు సహకరించిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మి నర్సయ్య,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు,మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బైండ్ల సత్యనారాయణ పేర్కొన్నారు.ద

## ఫ్రెండ్షిప్ డేను ఆప్యాయంగా జరుపుకున్న చిన్ననాటి మిత్రులు

-చెరగని జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆత్మీయంగా కలిసిన స్నేహితులు

జగిత్యాల, తెలంగాణ పత్రిక, ఆగస్టు 2.



ఫ్రెండ్షిప్ డే సందర్భంగా చిన్ననాటి మిత్రులు ఒకేచోట చేరి ఆప్యాయంగా గడిపారు. ప్రకృతి అందాల నడుమ జలాశయం వద్ద సమావేశమైన స్నేహితులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా సమయం గడిపారు.విద్యార్థి దశలో కలిసి గడిపిన మధుర క్షణాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ, జీవితంలో ఎంత బిజీగా ఉన్నా స్నేహ బంధం ఎప్పటికీ చెదరదని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఫ్రెండ్షిప్ డే సందర్భంగా తప్పకుండా కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ జ్ఞాపకార్థంగా గ్రూప్ ఫొటోలు దిగారు.ఈ కలయిక తమలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు.

## సుడిగాలుల ప్రభావంపై కాకతీయ బృందం పరిశీలన

మంగపేట, ఆగస్టు 2 (తెలంగాణ పత్రిక):



ములుగు జిల్లా మంగ పేట మండలం కోమట పల్లి--శాంతినగర్ మధ్య జూలై 28, 2026 మంగళవారం సాయంత్రం సంభవించిన బలమైన సుడిగాలుల కారణంగా నేలకొరిగిన చెట్లను కాకతీయ విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ సుతారి సతీష్ ఆధ్వర్యంలోని పరిశోధక బృందం పరిశీలించింది.పరిశీలన అనంతరం డాక్టర్ సుతారి సతీష్ మాట్లాడుతూ, సారవంతమైన నేలల్లో పెరిగే అనేక చెట్ల వేర్లు భూమిలో లోతుగా కాకుండా పైభాగంలోనే విస్తరించి ఉండటంతో బలమైన సుడిగాలుల ప్రభావానికి సుమారు 200కు పైగా చెట్లు నేలకొరిగినట్లు తెలిపారు. నేలకొరిగిన చెట్లలో తునికి, దుంపెన, తానిక్కాయ, విషముష్టి, యూకలిప్టస్, కూడుగా, కానుగా, జువ్వి, వచారి, వేప, కుంకుడు తదితర జాతులు ఉన్నట్లు గుర్తించారు.ఈ పరిశీలనలో డాక్టర్ సుతారి సతీష్‌తో పాటు వంగూరి అనిల్‌కుమార్, పసుల జానకిరాముడు, దాకూరి వర్ష, నైతం ఇందు, కత్తి సందీప్, పగడాల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.అవసరమైతే దీనిని ఇంకా పత్రికా శైలిలో పెద్ద వార్తగా లేదా రెండు కాలమ్ వార్తగా కూడా సిద్ధం చేస్తాను.

# ప్రభుత్వ భూమి ఫెన్సింగ్ తొలగింపుపై దుమారం

-బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 2:






ట్రాఫిక్ డీసీపీ కార్యాలయం నిర్మాణం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమికి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడంపై వివాదం నెలకొంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ టీమ్ ప్రభుత్వం, రెవెన్యూ అధికారులను డిమాండ్ చేసింది. ప్రభుత్వ భూమి ఫెన్సింగ్ తొలగింపుపై దుమారం.. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ పెద్ద బషీర్‌బాద్ పరిధిలోని సర్వే నంబర్--23లో ట్రాఫిక్ డీసీపీ కార్యాలయం నిర్మాణం కోసం కేటాయించిన సుమారు రెండు ఎకరాల విలువైన ప్రభుత్వ భూమికి ఏర్పాటు చేసిన రక్షణ ఫెన్సింగ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించిన ఘటనపై ఆకుల సతీష్ టీమ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసింది. ఆకుల సతీష్ టీమ్ తెలిపిన వివరాల ప్రకారం.. మైసా కన్స్ట్రక్షన్స్ సంస్థ ప్రభుత్వ భూమిని అక్రమంగా అప్రోచ్ రోడ్డుగా వినియోగిస్తోందంటూ గత జూన్ నెలలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదును పరిశీలించిన అధికారులు జూన్ 25న సంబంధిత స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, "ప్రభుత్వ భూమి" అనే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టారు. అయితే, శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆ ఫెన్సింగ్‌ను తొలగించినట్లు తెలిసిందని ఆకుల సతీష్ టీమ్ పేర్కొంది. ఈ ఘటనకు మైసా కన్స్ట్రక్షన్స్‌కు సంబంధం ఉందని వారు ఆరోపించారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా అప్రోచ్ రోడ్డుగా వినియోగించేందుకు చేసిన ప్రయత్నాలతో పాటు, ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించడం అత్యంత తీవ్రమైన ఉల్లంఘనగా వారు అభివర్ణించారు. ఈ నేపథ్యంలో సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులను గుర్తించి వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, తొలగించిన ఫెన్సింగ్‌ను తిరిగి ఏర్పాటు చేసి రెండు ఎకరాల ప్రభుత్వ భూమికి శాశ్వత రక్షణ కల్పించాలని ఆకుల సతీష్ టీమ్ డిమాండ్ చేసింది. అలాగే, గతంలో ప్రభుత్వం కేటాయించిన ఉద్దేశ్యానికి అనుగుణంగా ఆ స్థలంలో ట్రాఫిక్ డీసీపీ కార్యాలయం నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం, రెవెన్యూ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరింది.

# ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం నిర్లక్ష్యానికి పరాకాష్ట

-అడ్రస్ లేదు... బోర్డు లేదు... ప్రజలకు అందుబాటులో అధికారి లేరు
-విద్యార్థులు, లబ్ధిదారులకు చుక్కలు చూపిస్తున్న సంక్షేమ శాఖ
-ప్రజా ఉద్యమం తప్పదని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల హెచ్చరిక

కొత్తగూడెం, ఆగస్టు 02 :



కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో పనిచేయాల్సిన అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి (ఏఎస్‌డబ్ల్యూఓ) కార్యాలయం ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అధికారుల బాధ్యతారాహిత్యానికి ప్రత్యక్ష నిదర్శనంగా మారిందని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను అమలు చేసే శాఖకు నేటికీ స్పష్టమైన కార్యాలయ చిరునామా లేకపోవడం, కార్యాలయాన్ని గుర్తించే బోర్డు లేకపోవడం, ప్రజలకు సమాచారం అందించే ఒక్క ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలకు తావిస్తోంది. స్కాలర్‌షిప్‌లు, కులాంతర వివాహ ప్రోత్సాహకాలు, విద్యా, సంక్షేమ పథకాల కోసం కార్యాలయానికి వచ్చే విద్యార్థులు, నిరుపేద లబ్ధిదారులు అధికారి ఎక్కడ ఉంటారో తెలియక కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. ప్రజలకు సేవ చేయాల్సిన కార్యాలయం ప్రజలకు కనిపించకుండా ఉండటం దారుణమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పలుమార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ప్రజావాణిలో వినతిపత్రాలు సమర్పించినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. ప్రజల సమస్యలను పూర్తిగా గాలికొదిలేసి అధికారులు మౌనంగా ఉండటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొత్తగూడెంలో శాశ్వత ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, స్పష్టమైన చిరునామాతో బోర్డు, ప్రజలకు అవసరమైన సమాచార ఫలకాలు వెంటనే ఏర్పాటు చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్యాలయం ఎదుట ఆందోళనలు, ధర్నాలు, ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# సుచిత్ర--కొంపల్లి ఫ్లైఓవర్ పనులు వెంటనే పూర్తి చేయాలి

-జాప్యంతో ప్రమాదాలు, ట్రాఫిక్ కష్టాలు..
నిరసనలో కాలనీ సంక్షేమ సంఘాల హెచ్చరిక

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 2:






సుచిత్ర నుంచి కొంపల్లి వరకు జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులు నిర్దేశిత గడువు దాటినా పూర్తి కాకపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు కలిసి ఫ్లైఓవర్ నిర్మాణం జాప్యంపై నిరసన కార్యక్రమం నిర్వహించి, వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం.. 2022 ఏప్రిల్‌లో ప్రారంభమైన ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ఒప్పందం ప్రకారం 2025 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాల్సి ఉంది. అయితే గడువు ముగిసి 16 నెలలు దాటినా పనులు అసంపూర్తిగానే ఉండిపోయాయని విమర్శించారు. నిర్మాణ సంస్థ పనులను మధ్యలోనే నిలిపివేయడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణం కొనసాగుతున్న ప్రాంతంలో రహదారి పరిస్థితులు అధ్వాన్నంగా మారడంతో రోడ్డు ప్రమాదాలు పెరిగాయని వారు పేర్కొన్నారు. 2023లో 104 ప్రమాదాల్లో 29 మంది, 2024లో 153 ప్రమాదాల్లో 25 మంది, 2025లో 176 ప్రమాదాల్లో 22 మంది, 2026 ఆగస్టు వరకు 101 ప్రమాదాల్లో 19 మంది మృతి చెందినట్లు తెలిపారు. ఈ ప్రమాదాలకు నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం, పర్యవేక్షణలో లోపాలే కారణమని ఆరోపిస్తూ, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ రద్దీ కారణంగా సుచిత్ర నుంచి కొంపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల ప్రయాణానికే 30 నిమిషాల నుంచి గంట సమయం పడుతోందని తెలిపారు. ఫ్లైఓవర్ నిర్మాణ ప్రాంతంలోని కాలనీల ప్రజలు ప్రధాన రహదారిపైకి రావడానికి కూడా భయపడుతున్నారని, ప్రత్యామ్నాయంగా నాలుగు కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవలు వినియోగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఫ్లైఓవర్ నిర్మాణం ప్రారంభమైనప్పుడు ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని భావించి అనేక మంది మధ్యతరగతి కుటుంబాలు అపార్టుమెంట్లు, ప్లాట్లు కొనుగోలు చేశారని తెలిపారు. అయితే నిర్మాణం నిలిచిపోవడం, ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల కారణంగా కొనుగోలుదారులు వెనక్కి తగ్గుతున్నారని, ఇప్పటికే నిర్మించిన అపార్టుమెంట్లను విక్రయించడంలో బిల్డర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జాతీయ రహదారిపై చేపడుతున్న ప్రాజెక్టు కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఎంపీలు ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నెల రోజుల్లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించి వేగవంతం చేయాలని, లేకపోతే వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిని దిగ్బంధం చేసి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
సోమవారం
ఆగష్టు 03 2026
కరీంనగర్



# శంభిపూర్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కొలన్ హన్మంత్ రెడ్డి

**-బోనాల ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు.. ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 2:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మండలం శాంభీపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మండలం శాంభీపూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ప్రార్థించారు. గ్రామ ప్రజల జీవనంలో ఆనందం, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పీసరి మహేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అమరం ముత్యం రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జక్కుల మల్లేష్ యాదవ్, మైసిగారి శ్రీనివాస్, ఆర్కల విజయ్ గౌడ్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, నిజాంపేట్ సర్కిల్ ఇంచార్జ్ కొలన్ రాజశేఖర్, యాది రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, శాంభీపూర్ మహేందర్ యాదవ్, శంకర్, సత్తయ్య, హన్మంత్, సిరి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కథనం ఈనాడు జిల్లా పేజీ శైలిలో మరింత వార్తాత్మకంగా, సంక్షిప్తంగా కూడా రూపొందించవచ్చు.

# దుండిగల్ దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**-బోనాల ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు.. ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 2:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్‌లో నిర్వహించిన శ్రీ దుర్గమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ సర్కిల్ పరిధిలోని శ్రీ దుర్గమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీక అని అన్నారు. ప్రజల ఐక్యతను, ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పే ఈ ఉత్సవాలు



భక్తిశ్రద్ధలతో జరగడం ఆనందదాయకమని పేర్కొ న్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతి నిధులు, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకు లు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈనాడు జిల్లా ఎడిషన్ శైలికి అనుగుణంగా వార్తను సంక్షిప్తంగా, వార్తా భాషలో రూపొందించాం.

# పెద్దమ్మ--పోచమ్మ దయతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**-పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**
**-దేవాలయాలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని వ్యాఖ్య**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2:**

గాజులరామారం డివిజన్‌లోని సుభాష్ చంద్రబోస్ నగర్--బీలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి--పోచమ్మ తల్లి దేవాలయ నూతన ముఖద్వారాన్ని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రారంభించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125వ గాజులరామారం డివిజన్, సుభాష్ చంద్రబోస్ నగర్--బీలోని శ్రీ పెద్దమ్మ తల్లి, పోచమ్మ తల్లి దేవాలయ నూతన ముఖద్వారాన్ని ఆదివారం బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ఆలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, మసూద్, చిన్నా చౌదరి, నగేష్, దూలప్ప, సుంకరి చందు, బోయిని మహేష్, సమ్మయ్య యాదవ్, సయ్యద్ రంజాన్, గౌస్, ప్రసాద్, శివ నాయక్, శ్రవణ్, అలాగే కాలనీ వాసులు శేఖర్, అంజయ్య, ఆంజనేయులు, కొండప్ప, నజీర్ మియా, కనకయ్య, యాదగిరి, చందు, వెంకట్, శ్రీనివాస్, నవీన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కాపీని ఈనాడు జిల్లా ఎడిషన్ వార్తా శైలికి అనుగుణంగా లీడ్, ప్రధాన కథనం, వార్తా భాషతో రూపొందించాం.

# చెట్లను నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**-వీజీ హోమ్స్‌లో ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 2:**

సిఎంసి కొంపల్లి సర్కిల్ పరిధిలోని వీజీ హోమ్స్‌లో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్, వీజీ హోమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్లాంటేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ద్వారానే మానవ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు, పచ్చని పరిసరాల కోసం ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరితహారం కార్యక్రమం ద్వారా ప్రత్యేక నిధులతో భారీ స్థాయిలో మొక్కలు నాటడం జరిగిందని, పచ్చదనం పెంపుదలలో తెలంగాణ రాష్ట్రం దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుతూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్, వీజీ హోమ్స్ ప్రతినిధులు, కాలనీవాసులను అభినందించారు. అనంతరం ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా కాలనీలోని చిన్నారులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్, భూ లక్ష్మణ్, వాసుదేవ రెడ్డి, కిట్టు, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ప్రతినిధులు, వీజీ హోమ్స్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఐ ఆర్ బిఎల్ఓ లకు ఘన సన్మానం



**మునగాల, ఆగష్టు 2, తెలంగాణ పత్రిక**

మునగాల గ్రామ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులకు మండల సీనియర్ నాయకులు, ఉప్పల జానకి రెడ్డి ఆధ్వర్యంలో, మునగాల గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలుగు సంప్రదాయంలో ఆడపడుచులకు చీరే సారెలను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునగాల గ్రామ అన్ని బూతులలో సంబంధించిన, ఓటర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను విజయవంతంగా 100 శాతం పూర్తి చేసినందుకు వారిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటయ్య, సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు ఈదారవు, ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, వార్డు మెంబర్ మనుపాటి నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, బూత్ లెవల్ ఏజెంట్ జి.సతీష్, సోషల్ మీడియా కోకో ర్డినేటర్ షేక్ పాషా పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**




**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 2**

ఆగస్ట్ 3 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గండ్ల పోచమ్మకు మొక్కులు చెల్లింపు



**ఇల్లంతకుంట, ఆగస్టు 2, తెలంగాణ పత్రిక**

ఆషాడ మాసం పురస్కరించుకొని ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రసిద్ధి చెందిన గండ్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లంతకుంట నుండి సిరిసిల్ల వెళ్లే మార్గంలో గుట్టల మధ్య కొలువైన ఈ పుణ్యక్షేత్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా భక్తులు దర్శించుకుంటారు. ఆదివారం ప్రెస్ క్లబ్ సభ్యులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆషాడ బోనాల సందర్భంగా ప్రజలంతా భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. గండ్ల పోచమ్మ ఆలయం ఆహ్లాదకరమైన ప్రకృతి మధ్య ఉండటంతో ఆదివారాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రూ.7,000 విలువైన పోటీ పరీక్షల పుస్తకాల విరాళం



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 2

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రూ.7,000 విలువైన పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రంథాలయ అభివృద్ధికి చైర్మన్ పసుపులేటి వీరబాబు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. అనేక మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆయన విశేష సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే నిరుపేద కుటుంబాలకు సేవలందిస్తూ, విద్యాభివృద్ధికి సహకరిస్తున్న కొల్లి ఫౌండేషన్ సేవలను కూడా ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు సూరేపల్లి లలిత కుమారి, జి. మణి, మృదుల, విద్యార్థినీ--విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టి ఆర్ ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా లో బలోపేతానికి యువత కృషి చేయాలి

-టి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు కవిత



కామారెడ్డి ,ఆగస్టు 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా యువ నాయకుడు ఆదిల్ హైదరాబాద్లోని టిఆర్ఎస్పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ చీఫ్ కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలు, తదితర అంశాలపై ముచ్చటించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి యువత ముందుండి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో కామారెడ్డి జిల్లా టిఆర్ఎస్నాయకులు ఆదిల్ సాయిలు రమేష్ రాథోడ్ జొన్నల రాము పాల్గొన్నారు.

## ఆళ్లపల్లి మండలం రాయపాడు లో ఘటన కిన్నెరసాని వాగులో మృతదేహం లభ్యం

-పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ మృతి



ఆళ్లపల్లి ఆగస్టు 2(తెలంగాణ పత్రిక)

మండలం పరిధిలోని రాయపాడు గ్రామపంచాయతీలో విషాద ఘటన చోటుచేసుకుంది. రాయపాడు గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్గా పనిచేస్తున్న పంచాయతీ కార్మికుడు తుమ్మ రాంబాబు (33) శనివారం విధుల్లో ఉండగా కాలకృత్యాల నిమిత్తం కిన్నెరసాని వాగు వద్దకు వెళ్లారు. చాలా సేపటికి తిరిగి రాకపోవడంతో సహోద్యోగులు, కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఆదివారం ఉదయం గ్రామస్తులు కలిసి గాలించగా కిన్నెరసాని వాగులో రాంబాబు మృతదేహం లభ్యమైంది. మృతుడికి గతంలో పలుమార్లు ఫిట్స్, అనగా మూర్ఛ వ్యాధి వచ్చిన చరిత్ర ఉంది. వాగు వద్దకు వెళ్లిన సమయంలో ఫిట్స్ వచ్చి నీటిలో పడిపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతుడు రాంబాబుకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ ఘటనతో రాయపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సైబరాబాద్‌లో వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్.. 333 మందిపై కేసులు

-మద్యం మత్తులో వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు: ట్రాఫిక్ పోలీసులు

తెలంగాణ పత్రిక, హైదరాబాద్, ఆగస్టు 2:



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మొత్తం 333 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ అదనపు డీసీపీ (అడ్మిన్) జి. నరేందర్ తెలిపారు. తనిఖీల్లో పట్టుబడిన వారిలో 269 మంది ద్విచక్ర వాహనదారులు, 11 మంది ఆటో డ్రైవర్లు, 51 మంది కార్ల డ్రైవర్లు, ఇద్దరు భారీ వాహనాల డ్రైవర్లు ఉన్నట్లు వెల్లడించారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్‌ట్రేషన్ (బీఏసీ) ఆధారంగా పరిశీలిస్తే.. 262 మంది 36 నుంచి 200 మిల్లీగ్రాములు/100 మిల్లీలీటర్ల మధ్య, 50 మంది 201 నుంచి 300 మిల్లీగ్రాములు/100 మిల్లీలీటర్ల మధ్య, 21 మంది 301 నుంచి 550 మిల్లీగ్రాములు/100 మిల్లీలీటర్ల మధ్య ఆల్కహాల్ మోతాదుతో పట్టుబడ్డారని తెలిపారు. వీరందరినీ కోర్టులో హాజరుపరుస్తామని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమై ప్రాణనష్టం సంభవిస్తే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)-2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా గత వారం (జూలై 27 నుంచి ఆగస్టు 1 వరకు) కోర్టులు 232 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ముగ్గురికి జరిమానాతో పాటు జైలు శిక్ష, ఆరుగురికి జరిమానాతో పాటు సామాజిక సేవ (సోషల్ సర్వీస్) విధించగా, 223 మందికి జరిమానా విధించినట్లు వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకుండా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# జీహెచ్ఎంసి సర్కిల్-49లో నిబంధనలకు తూట్లు.. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం

-అధిక విద్యుత్ లైన్ కింద షెడ్లు, భవనాలు.. ప్రజల ప్రాణాలతో నేరుగా చెలగాటమా?

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు, 02 (తెలంగాణ పత్రిక)



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని జీహెచ్ఎంసి సర్కిల్-49 పరిధిలోని లింగంపల్లి డివిజన్ సుదర్శన్ నగర్ కాలనీలో అక్రమ నిర్మాణాల వ్యవహారం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. గేటెడ్ కమ్యూనిటీగా పేరుగాంచిన ఈ కాలనీలో చివరి భాగంలో అధిక విద్యుత్ సరఫరా (హైటెన్షన్) లైన్ ఉండగా, ఆ లైన్‌కు ఇరువైపులా 18 మీటర్ల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. అయినప్పటికీ, ఆ నిబంధనలను బహిరంగంగానే తుంగలో తొక్కుతూ ఓ నిర్మాణ సంస్థ యజమాని ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం కొనసాగిస్తున్నాడని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, ఇదే ప్రాంతంలో ఇప్పటికే హైటెన్షన్ విద్యుత్ లైన్ కిందే వ్యాపార భవనం నిర్మించబడగా, ఇప్పుడు దాని పక్కనే మరో షెడ్డు నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతోంది. ఇది కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాకుండా, అధికార యంత్రాంగాన్ని సూటిగా సవాల్ చేస్తున్న దుస్థితిగా మారిందని ప్రజలు మండిపడుతున్నారు.

**ఒకటి కాదు... వరుసగా అక్రమాల పరంపరేనా?**

ఇదే నిర్మాణ సంస్థ యజమాని సుదర్శన్ నగర్ కాలనీలో మరికొన్ని చోట్ల కూడా నిబంధనలను గాలికొదిలి నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ప్లాట్ నెం. 15-15/85, రోడ్ నెం. 3-బీ, అలాగే 15-15/162, రోడ్ నెం. 5-బీలో అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని చెబుతున్నారు. ఈ అక్రమాలు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే జరుగుతున్నా అధికారులు కళ్లు మూసుకుని ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఫిర్యాదుల వెల్లువ... అయినా చర్యల శూన్యం..!**

అక్రమ నిర్మాణాలపై ప్లాట్ నెంబర్లు, ఫోటోలు సహా అనేక ఆధారాలతో ఫిర్యాదులు చేసినా, పత్రికల్లో కథనాలు వచ్చినా సంబంధిత శాఖలు ఇప్పటికీ కదలకపోవడం ప్రజల్లో తీవ్ర అసహనాన్ని రగిలిస్తోంది. ఫిర్యాదులు చేసిన తర్వాత కూడా నిర్మాణాలు మరింత వేగంగా కొనసాగడం చూస్తుంటే, ఇది నిర్లక్ష్యమా? లేక మౌన సమ్మతమా? అన్న అనుమానాలు బలపడుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**విజిలెన్స్, ఏసీబీ దాడుల తర్వాత కూడా మారని తీరు..!**

గతంలో జీహెచ్ఎంసి సర్కిల్-49 కార్యాలయంపై విజిలెన్స్, ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినప్పటికీ, అక్రమ నిర్మాణాలపై నియంత్రణలో ఎలాంటి గణనీయమైన మార్పు కనిపించకపోవడం అధికార యంత్రాంగ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తోందని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**విద్యుత్ శాఖపై నేరుగా ప్రశ్నల వర్షం..!**

హైటెన్షన్ విద్యుత్ లైన్ సమీపంలోనే నిర్మాణాలు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యుత్ భద్రతా నిబంధనలు అసలు అమలవుతున్నాయా? ఎలాంటి ఎన్‌ఓసీ లేకుండానే నిర్మాణాలకు అనుమతులు ఎలా వస్తున్నాయి? ప్రమాదకర ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు, కనెక్షన్లు ఎలా మంజూరవుతున్నాయి? అనే ప్రశ్నలు ఇప్పుడు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఈ విషయంలో విద్యుత్ శాఖ అధికారులు ఇకనైనా మౌనం వీడి స్పష్టత ఇవ్వాల్సిందేనని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**చర్యలు తీసుకుంటారా... లేక ఇదే నిర్లక్ష్య పరంపర కొనసాగుతుందా?**

ప్రజల ప్రాణ భద్రతను నేరుగా ప్రభావితం చేసే ఈ వ్యవహారంలో జీహెచ్ఎంసి సర్కిల్-49 అధికారులు, శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే సంయుక్త తనిఖీలు నిర్వహించి వాస్తవాలను బయటపెట్టాలని కాలనీవాసులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాల పట్ల కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందిస్తారా? లేక ప్రజల ఆగ్రహాన్ని మరింత పెంచేలా మౌనంగా కొనసాగుతారా? అన్నది వేచి చూడాల్సిందే..

## చాముండేశ్వరిఅమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర నాయకులు ఇలియాస్

కామారెడ్డి, ఆగస్టు 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని చాముండేశ్వరి దేవి అమ్మవారికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు ఇలియాస్ పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఇంద్రకరణ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, బాల్యాల రేఖ సుదర్శన్, సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ జెడ్పీటీసి తీగల తిరుమాల్ గౌడ్, సీతారాం మధు, ఆశ బోయిన శ్రీనివాస్, అనంతరెడ్డి, నర్సారెడ్డి శంకర్ రెడ్డి శ్రీకాంత్ ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధారెడ్డి రమేష్ లింగం, బాలరాజు వెంకటేశం,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఫలాంబరి దేవిగా వనదుర్గమ్మ

**-వివిధ రకాల ఫలాల అలంకరణలో**
**-శోభయామానంగా దర్శనమిచ్చిన వన దుర్గమ్మ**
**-మంజీరా నది పాయలో భక్తుల పుణ్య స్నానాలు**
**-డప్పు చప్పుళ్ళు, మేళ తాళాలతో బోనాలు, ఓడి బియ్యం సమర్పణ**

పాపన్నపేట, ఆగస్టు:02:(తెలంగాణ పత్రిక)





ఆధ్యాత్మిక వాతావరణం, ఆలయం చుట్టూ పచ్చని చెట్లు, బండ రాళ్లు, గలగల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో పేదతీరుతున్నామనిపించే అనుభూతి.. దేశంలోనే రెండో వన దుర్గామాత ఆలయం.. మంజీరా నది ఏడుపాయలుగా చీలి ప్రవహిస్తున్న ప్రాంతం.. జనమేజయని సర్పయాగ స్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. ఇవన్నీ పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గ మాత క్షేత్రం సొంతం. ఆషాడ మాసం మూడవ ఆదివారం పురస్కరించుకొని వనదుర్గమాతను ఫలాంబరి దేవీ రూపంలో విశేషంగా అలంకరించారు. వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల ఫలాలతో అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫలాంబరి దేవి రూపంలో అమ్మవారు శోభయామానంగా భక్తులను దర్శనమిచ్చారు. వచ్చిన భక్తులు మంజీరా నది పాయలు, చెక్ డ్యామ్ లో పుణ్య స్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనం చేసుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చెప్పుళ్ళు, మేళ తాళాలతో బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ పరిసరాలోని షెడ్లు, పచ్చని చెట్ల కింద భోజనాలు చేసి ఇళ్లకు తిరుగుపయనమయ్యారు

# ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యార్థుల సమస్యలే

**-పోరాటానికి టిఎస్ యుటిఎఫ్ సిద్ధం**
**-టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ**

కామారెడ్డి, ఆగస్టు 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




ఉపాధ్యాయుల సమస్యలన్నీ విద్యారంగానికి సంబంధించినవేనని, ఉపాధ్యాయులు సంతృప్తిగా పనిచేయాలంటే సమస్యలన్నీ పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, ముఖ్యమంత్రి చెప్పినట్లు విద్యారంగ సమస్యలపై ఐక్యంగా కొట్లాడాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మానించింది. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో జరిగిన టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితుల పట్ల అవగాహన లేకుండా తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రభుత్వ పాఠశాలలు మూతపడే ప్రమాదం ఏర్పడిందన్నారు. హేతుబద్ధీకరణ జిఒ 25 ను హేతుబద్ధంగా సవరించాలని డిమాండ్ చేశారు. ఈ జీవో విద్యారంగానికి మరణ శాసనం లాంటిదని అన్నారు. సర్వీసు నిబంధనల సంక్షోభం పరిష్కారానికి చొరవ చూపాలని, డిఈఓ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ పోస్టులను మంజూరు చేయాలని, వాటిని రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని, ఆగస్టు 15 లోగా బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సీ అమలు గడువు ముగిసి మూడేళ్ళు అవుతున్నా ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం సరికాదన్నారు. ఆరు వాయిదాల కరువుభత్యం విడుదల చేయాలని, పెండింగ్ బిల్లుల విడుదలలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని అన్ని హాస్పిటల్స్ లో సమర్థవంతంగా అమలు చేయటానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్పొరేట్ పాఠశాల ప్రారంభోత్సవాలకు హాజరై ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఒక్కో విద్యార్థిపై 1,80,000, ఖర్చు పెడుతున్నామని మరొక మారు ప్రతి సంవత్సరం 80,000 రూపాయల ఖర్చు పెడుతున్నామని వివిధ వేదికలలో వివిధ రకాలుగా తెలపడం శోచనీయమన్నారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7 శాతం లోపు బడ్జెట్ కేటాయించడం వలన ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని అనడం విడ్డూరం అని అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడే విధానం ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు ఊతం ఇచ్చే విధంగా ఉందని విమర్శించారు. నూతన విద్యా విధానం 2020 ని అమలు చేయడం వలన దేశవ్యాప్తంగా ఇప్పటికి 93 వేల పాఠశాలలో మూతపడ్డాయి అన్నారు. భవిష్యత్తులో నూతన విద్యా విధానం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తే మరిన్ని పాఠశాలలు మూతపడే అవకాశం ఉందని అన్నారు. జిఒ 317 బాధితులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం మర్చిపోయిందని, తాత్కాలిక ఉపశమనంగా ఇచ్చిన జిఒ 190 అమలు చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం సిపిఎస్ రద్దు చేయాలని, గురుకులాలు, కెజిబివి, మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అన్ని గురుకులాల మాదిరిగా మహాత్మ జ్యోతిబా పూలే గురుకులాల టైం టేబుల్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల టెట్ నిర్వహణకు సంబంధించి రెండు సూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్నటువంటి టెట్ కు సంబంధించి ఎన్సిటీఈ అనుమతి తో సబ్జెక్ట్ ల వారిగా ప్రత్యేకంగా టెట్ ను నిర్వహించాలన్నారు. సర్వీస్ లో ఉన్న టీచర్లకు సర్వీస్ వెయిటేజ్ తో టెట్ కు మార్కులను కలపాలని సూచించారు. 2009 విద్యా హక్కు చట్టం అమలు కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయిం పునివ్వాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23 ను సవరించి పార్లమెంటు లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మెమో నెంబర్ 57 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు సంబంధించి హైకోర్టులో వేసినటువంటి లీవ్ పిటిషన్ ను వెంటనే వెనక్కి తీసుకొని పాత పెన్షన్ అమలు చేయాలి డిమాండ్ చేశారు. పీఆర్సీ అమలు, పెండింగ్ డిఎ ల పై ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకొనకపోతే రాష్ట్రంలో ఉపాధ్యాయులను, ఉద్యోగులను ఏకం చేసి దశల వారి పోరాటాన్ని ఉధృతం చేస్తామని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ హెచ్చరించింది. విద్య, ఉపాధ్యాయ రంగానికి సంబంధించి పలు అంశాలపై పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చావ దుర్గ భవాని, ఎం. రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి టీ లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వి. శాంతి కుమారి, డి. సత్యానంద్, ఎస్. మల్లారెడ్డి, బి. రాజు, కె. రంజిత్ కుమార్, ఎస్. రవి ప్రసాద్ గౌడ్, కె. రవి కుమార్, జి. శ్రీధర్, ఎ. సింహాచలం, వై. జ్ఞాన మంజరి, ఎం. వెంకటప్ప, పి వెంకటేశ్వర్లు, జే. యాకయ్య, సీనియర్ నాయకులు పి. మాణిక్ రెడ్డి, ఎన్. కిష్టయ్య, ఎస్ వై కొండల్ రావు, మస్తాన్ రావు, కామారెడ్డి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆకుల బాబు, సాయిలు 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమైన ఫ్రెండ్స్ దాబా



**-నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం..**

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలో ఆదివారం ఆరెగూడెంచౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "ఫ్రెండ్స్ దాబా"ను నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దాబా యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు, తలారి మల్లేశం,పార్టీ నాయకులు బంజారవి, శివలింగం తదితరులు పాల్గొని దాబా యజమానులను అభినందించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, స్థానికంగా నూతన వ్యాపార సంస్థలు ఏర్పడటం ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం దాబా యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



## పెండింగ్ చలాన్లను వెంటనే క్లియర్ చేయాలి

**-ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్**

ముధోల్:02ఆగస్టు(తెలంగాణ పత్రిక)



వాహనదారులు పెండింగ్ చలాన్లను వెంటనే క్లియర్ చేయాలని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తానుర్ బైపాస్ వద్ద వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భ ంగా ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించకుండా వాహనాలపైన ఉన్న పెండింగ్ చలన్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను వెంబడ ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపకూడదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులను సహకరించాలని కోరారు. సైబర్ నేరెళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది అర్జున్, శివాజీ లు ఉన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు

**-గ్రామ దేవతలకు బోనాల సమర్పణ**
**-శివ సతుల పూనకాలు పోతరాజుల విన్యాసాలు**



పాపన్నపేట,ఆగస్టు02 :(తెలంగాణ పత్రిక):

మండల కేంద్రం పాపన్నపేటలో ఉన్న నల్ల పోచమ్మ, ముత్యాల పోచమ్మలకు ఆషాడ మాసం పురస్కరించుకొని ఆదివారం మున్నూరు కాపు సంఘం సభ్యులు బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవార్లకు ఓడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో వేప కొమ్మలు, కుంకుమ, పసుపు, పూలు, నైవేద్యంతో అందంగా అలంకరించిన కుండలను మహిళలు నెత్తిన పెట్టుకొని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. యువకులు, పోతురాజులు డీజే చప్పుల్ల మధ్య నృత్యం చేస్తూ సందడి చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పెద్దలు, సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బంధుమిత్రులతో సందడి వాతావరణం నెలకొంది.

## స్నేహితుల దినోత్సవం సందర్భంగా క్లాస్‌మేట్స్, స్నేహితులతో గూడ రమేష్ రెడ్డి ఆత్మీయ సందేశం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02,తెలంగాణ పత్రిక



ఆగస్టు మొదటి ఆదివారం నిర్వహిస్తున్న స్నేహితుల దినోత్సవం సందర్భంగా గూడ రమేష్ రెడ్డి తన క్లాస్‌మేట్స్, స్నేహితులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజమైన స్నేహం జీవితంలో గొప్ప సంపద అని, కష్టసుఖాల్లో తోడుగా నిలిచే మిత్రుడే నిజమైన స్నేహితుడని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో శ్రీకృష్ణుడు--కుచేలుల స్నేహం నిస్వార్థ ప్రేమ, విశ్వాసం, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచిందన్నారు. పేదరికం, సంపద, హోదా వంటి భేదాలు స్నేహానికి అడ్డంకులు కావని, కృష్ణ--కుచేలుల స్నేహగాథ నేటి తరానికి కూడా ఆదర్శమని చెప్పారు. జీవితంలో ఎన్నో మార్పులు వచ్చినా, పాఠశాల రోజుల్లో ఏర్పడిన అనుబంధాలు, క్లాస్‌మేట్స్‌తో ఉన్న జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తన క్లాస్‌మేట్స్, బాల్య స్నేహితులు, సహచరులు, శ్రేయోభిలాషులందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, విజయవంతంగా ఉండాలని గూడ రమేష్ రెడ్డి ఆకాంక్షించారు.

# లిటిల్ స్కాలర్ హైస్కూల్లో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**-విద్యార్థి సంఘాల జేఏసీ డిమాండ్**

కామారెడ్డి, ఆగస్టు 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక లిటిల్ స్కాలర్ పాఠశాలలలో విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. పుస్తకాలతో కూడిన గదిని సీజ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. లిటిల్ స్కాలర్ యాజమాన్యం విద్యార్థుల నుండి అడ్మిషన్ ఫీజుల పేరిట ఒక్కో విద్యార్థి నుండి నాలుగు వేల రూపాయలు మొత్తంగా సుమారు ఆరు లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని. వెంటనే వాటిని విద్యార్థులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫీజుల విషయంలో ఎవరైనా అడిగితే ప్రిన్సిపల్ స్వాతిప్రియ దురుసుగా ప్రవర్తిస్తుందని. మొత్తం డీఈఓ ఆదేశాలతోనే అన్ని రకాల ఫీజులు వసూలు చేస్తున్నామని చెప్తుందని. ఇది విద్యాశాఖ అధికారులకే తెలిసిన. అధికారులు ఈ పాఠశాలతో కుమ్మక్కయ్యారా అని ప్రశ్నించారు. దురుసుగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్ ని వెంటనే





తొలగించాలని అన్నారు.అదేవిధంగా గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా 50 వేల నుండి 60 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. కానీ సరైన సదుపాయాలు ఆటస్థలం మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయలేదని అన్నారు. అదేవిధంగా అర్హత కలిగిన టీచింగ్ సిబ్బంది కాకుండా ఇంటర్ డిగ్రీ పాస్ అయిన విద్యార్థులతో చదువు చెప్పిస్తున్నారని అయినా విద్యాశాఖ అధికారులు ఇటువైపు చూడకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే పలు డిమాండ్లను పాఠశాల యాజమాన్యం పరిష్కరించాలని. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిఇఓ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బివిఎం జిల్లా అధ్యక్షులు జీవియం విట్టల్ , బిడిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నిమ్మ సురేష్.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి సురేష్.ఏబీవీపీ రాష్ట్ర నాయకులు చరణ్. విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు వినయ్. జివిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ నాయక్.విద్యార్థి సంఘాల నాయకులు పెరుమండ్ల బుల్లెట్ చక్రవర్తి, నితిన్.అర్బస్ .సాయినాథ్. అనిల్.తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్ చెరువులోకి నీటి విడుదల

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు సాగునీటి కోసం చర్యలు**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02,తెలంగాణ పత్రిక



చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఆదివారం వరద కాలువ లిఫ్ట్ ద్వారా విలాసాగర్ చెరువులోకి నీటిని విడుదల చేశారు. గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెరువులోకి నీటిని విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అవసరమైన నీటిని అందుబాటు లోకి తీసుకురావడానికి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నీటి విడుదలతో చెరువు పరిధిలోని వ్యవసాయ భూములకు సాగునీటి సమస్య కొంత మేర పరిష్కారమవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు దమ్మ వెంకటరమణ, జోగు శంకర్, కాంగ్రెస్ నాయకులు సాన సత్యం, ఏనుగుల ప్రశాంత్ కుమార్, పొత్తూరి రాజు, కూర తిరుపతి, చిట్యాల అంజయ్య, రైతులు, గ్రామస్థులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 వ తేదీన 'జైల్ భరో'

**-ఉద్యమాన్ని జయప్రదం చేయండి**
**-కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త ఆందోళన**
**-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపు**

నంగునూరు, ఆగస్టు 2(తెలంగాణ పత్రిక):

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 10న నిర్వహించనున్న దేశవ్యాప్త 'జైల్ భరో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సదస్సు అనంతరం జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ), అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) సంయుక్త పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను నోటిపై చేసి, కార్మికులు దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను హరించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రోజువారీ పని గంటలను 8 నుంచి 12 గంటలకు పెంచే ప్రతిపాదనలు, 'హైర్




అండ్ ఫైర్' విధానాలు, కనీస వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాలను బలహీనపరిచే చర్యలను తీవ్రంగా ఖండించారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కారణంగా దేశీయ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని చెప్పారు. రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకు పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల కోసం రుణ విమోచన చట్టాన్ని తీసుకురావాలని కేంద్రాన్ని కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను విరమించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి పాత విధానాన్నే కొనసాగించాలని కోరారు. విద్యుత్ సవరణ బిల్లు--2025ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉచిత



విద్యుత్ పథకాలను రద్దు చేసే చర్యలను నిలిపి వేయాలని కోరారు. ఆహార భద్రతా చట్టం కింద పేదలకు అందిస్తున్న నాణ్యమైన బియ్యంపై కోత విధించే ప్రయత్నాలను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.దేశ స్వాతంత్ర్య సమరంలో కీలకమైన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలందరూ ఏకమై ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో ఉద్యమంలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల కనకయ్య, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు రవీందర్, హమాలీ సంఘం నంగునూరు మండల అధ్యక్షుడు ఎల్లయ్య, నాయకులు బాలరాజు, లక్ష్మణ్, సుధాకర్, అనిల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగొద్దు

**-ద్వేషపూరిత ప్రసంగాల నిరోధక బిల్లులో అవసరమైన మార్పులు చేయాలి**
**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



హైదరాబాద్/కొత్తగూడెం, ఆగస్టు 2: (తెలంగాణ పత్రిక)

ప్రజాస్వామ్యంలో భావప్రకటనా స్వేచ్ఛను పరిరక్షిస్తూ, ద్వేషపూరిత ప్రసంగాలను సమర్థవంతంగా అరికట్టే విధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన ద్వేషపూరిత ప్రసంగాలు, ద్వేషపూరిత నేరాల (నిరోధక) బిల్లు--2026లో అవసరమైన మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై అసెంబ్లీ స్పీకర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సెలెక్ట్ కమిటీ తొలి సమావేశం శనివారం హైదరాబాద్‌లో జరిగింది. కమిటీ చైర్మన్, మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యునిగా పాల్గొన్న కూనంనేని సాంబశివరావు అనంతరం మీడియాతో మాట్లాడారు. ద్వేషపూరిత వ్యాఖ్యలను అరికట్టే క్రమంలో సాధారణ ప్రజల భావప్రకటనా స్వేచ్ఛ, రాజకీయ విమర్శలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చట్టంలో స్పష్టమైన నిబంధనలు ఉండాలని ఆయన సూచించారు. ద్వేషపూరిత ప్రసంగాల నిర్వచనం, శిక్షలు, జరిమానాలు, డిజిటల్ మీడియాకు సంబంధించిన నిబంధనలను సమగ్రంగా సమీక్షించి ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా రూపొందించాలని పేర్కొన్నారు. సాహిత్యం, కళలు, శాస్త్రీయ పరిశోధనలు, సమాజ హితం కోసం చేసే నిర్మాణాత్మక విమర్శలకు ఈ చట్టం నుంచి మినహాయింపు కల్పించేలా సహజ న్యాయసూత్రాలను బిల్లులో పొందుపరచాలని కూనంనేని సూచించారు. అన్ని రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు, నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు సమగ్ర నివేదికను శాసనసభకు సమర్పిస్తామని తెలిపారు.

# నిరుపేద విద్యార్థిని అఖిల చదువుకు హరీశ్ అండ

**-ఎంబీబీఎస్ చదువు పూర్తయ్యే వరకు పూర్తి ఖర్చు భరిస్తానని భరోసా**
**-మరోసారి మానవత్వాన్ని చాటుకున్న మాజీ మంత్రి**
**-నాలుగేళ్ల కిందట తండ్రి చనిపోవడంతో అఖిలను చదివిస్తున్న హరీశ్ రావు**
**-తొమ్మిదవ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివించిన ఎమ్మెల్యే**
**-నీట్‌లో ప్రతిభ చాటిన అఖిలను వైద్య విద్య చదివిస్తానని ధైర్యం చెప్పిన మాజీ మంత్రి**
**-భోజనం పెట్టి ఆత్మీయంగా ఆదరించిన హరీశ్ రావు**

సిద్ధిపేట/నంగునూరు, ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక):

ఒక పేద కుటుంబానికి చదువే ఆస్తి... ఆ చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుగా నిలిచినప్పుడు చేయూతనిచ్చే వారు అరుదు. ఇలాంటి సమయంలో ఒక విద్యార్థిని కలను నెరవేర్చే బాధ్యతను మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు తీసుకున్నారు. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు చదివించిన హరీశ్ రావు తాజాగా విద్యార్థిని ఎంబీబీఎస్ పూర్తయ్యే వరకు అయ్యే ఖర్చంతా భరిస్తానని భరోసా ఇచ్చి హరీశ్ రావు మరోసారి తన మానవీయ కోణాన్ని చాటుకున్నారు. సిద్దిపేటకు చెందిన నిరుపేద విద్యార్థిని మద్దూరి అఖిల జీవితంలో ఈ హామీ ఒక కొత్త ఆశలు నింపింది. నాలుగేళ్ల కిందట తండ్రిని కోల్పోయి కుటుంబం ఆర్థికంగా కుంగిపోయిన వేళ ప్రారంభమైన హరీశ్ రావు అండ... ఇప్పుడు ఆమె వైద్య విద్య వరకు కొనసాగుతుండటం స్థానికంగా చర్చనీయాంశమైంది. సిద్దిపేటలో ఎన్నో ఏళ్లుగా బజరంగ్ అల్లం టీ హోటల్ నిర్వహించిన మద్దూరి రాజు తన కుటుంబానికి జీవనాధారం. బ్రెయిన్ క్యాన్సర్‌తో ఆయన నాలుగేళ్ల కిందట అకాల మరణం చెందారు. దీంతో రాజు మరణం వారి కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. భర్తను కోల్పోయిన భార్య



రేణుక ముగ్గురు కుమార్తెల భవిష్యత్తుపై ఆందోళన చెందారు. సొంత ఇల్లు కూడా లేని పరిస్థితిలో పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోతాయేమోనన్న భయం కుటుంబాన్ని వెంటాడింది. ఈ క్లిష్ట సమయంలో హరీశ్ రావును ఆశ్రయించారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆయన ముందుగా రెండు పడక గదుల ఇల్లు ఇప్పించారు పిల్లల చదువుకు అండగా నిలిచారు. అఖిల తొమ్మిదవ తరగతి మెరీడియన్ విద్యా సంస్థలో చదువుతున్నప్పుడు అనే తండ్రి రాజు చనిపోయారు. అప్పటివరకు భజరంగ్ అల్లం టీ హోటల్ నడుపుతూ కొద్దిపాటి సంపాదనతో రాజు తన పిల్లలను చదివించాడు. తండ్రి మరణంతో ఫీజులు చెల్లించే పరిస్థితి కుటుంబానికి లేదు. విద్యార్థిని ప్రతిభను గుర్తించిన హరీశ్ రావు అఖిల చదువు ఆగకూడదు... ఫీజుల బాధ్యత తనదనీ"స్వయంగా విద్యాసంస్థ యాజమాన్యానికి చెప్పారు. యాజమాన్యం మానవతా దృక్పథంతో సహకరించి తొమ్మిదవ తరగతి నుంచి ఇంటర్ పూర్తయ్యే వరకు చదివించింది.చిన్న కుమార్తె దీపిక చదువుకూ తానే బాధ్యత తీసుకుంటానని అప్పుడే హామీ ఇచ్చారు. అఖిల చిన్నప్పటి నుంచి ప్రతి తరగతిలో ప్రతిభ కనబర్చి ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకుంది. అదే పట్టుదలతో నీట్ రాసింది. నీట్ లో 720 మార్కులకు 453 మార్కులు సాధించింది. ఈ మార్కులతో ప్రభుత్వ లేదా మంచి వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే సీటు వచ్చినా లక్షల రూపాయల



విద్యా ఖర్చు ఎలా భరించాలనే ఆందోళన కుటుంబాన్ని మళ్లీ వెంటాడింది. ఈ సమయంలో అఖిల చదువుపై ఆరా తీసిన హరీశ్ రావు నీట్ లో ఆమె ప్రతిభను తెలుసుకున్నారు. విద్యార్థిని అఖిలను, ఆమె తల్లి రేణుకను తన నివాసానికి ఆదివారం ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆత్మీయంగా భోజనం పెట్టించి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. "అఖిలా... నువ్వు ఏ మాత్రం ఆందోళన చెందకు. నీ లక్ష్యం డాక్టర్ కావడం. నీకు ఎక్కడ ఎంబీబీఎస్ సీటు వచ్చినా చదివించే పూర్తి బాధ్యత నాది. నువ్వు సీటు సాధించు... ఫీజులు నేనే చెల్లిస్తా. నువ్వు డాక్టర్ అయ్యే వరకు అండగా ఉంటాను." అని ధైర్యం చెప్పారు. దీంతో అఖిల కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. అఖిల ప్రతిభను గుర్తించి నాలుగేళ్ల పాటు ప్రోత్సహించిన మెరీడియన్ విద్యాసంస్థ యాజమాన్యాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభ కలిగిన విద్యార్థిని భవిష్యత్తును కాపాడడంలో మెరిడియన్ విద్యా సంస్థ చూపిన సహకారానికి సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఒక పేద విద్యార్థిని ఆశయాన్ని తన బాధ్యతగా తీసుకుని ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ఆగకూడదని చెప్పిన హరీశ్ రావు హామీ... విద్యార్థుల్లో కొత్త ఆశను నింపింది. తండ్రిని కోల్పోయిన కుటుంబానికి ఇల్లు... పిల్లలకు చదువులో వైద్య విద్య వరకు అండగా నిలవడం ఆయన మానవీయ దృక్పథానికి మరో ఉదాహరణగా పలువురు పేర్కొంటున్నారు.

# బూడిదగడ్డలో మహంకాళి అమ్మ జాతర వైభవం







**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 2**

భద్రాద్రి కొత్తగూడెం కేంద్రంలోని బూడిదగడ్డ ప్రాంతంలో శ్రీ మహంకాళి అమ్మవారి జాతర ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగింది. ఆదివారం భవాని అయ్యగారు ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో వేలాది మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి వేడుకలు చేసుకున్నారు. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించగా, విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు తగిన భద్రతా ఏర్పాట్లు చేపట్టగా, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహంకాళి అమ్మవారి జాతరను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మహంకాలమ్మ ఆలయానికి వచ్చిన వేలమంది భక్తులకు అన్నప్రసాదం చేశారు.

# సీనియర్ జర్నలిస్టు ఎ. సత్యనారాయణ రెడ్డిని పరామర్శించిన మైనంపల్లి

**-అవసరమైన వైద్య సహాయం అందేలా కృషి చేస్తానని భరోసా**

**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక):**





కుడికాలు మోకాలి చిప్ప అరిగి పోవడంతో తీవ్ర నొప్పులతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్టు ఎ.సత్యనారాయణ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదివారం పరామర్శించారు. సిద్ధిపేటలో హౌసింగ్ బోర్డు పరిధిలోని జర్నలిస్టుల కాలనీలో ఉన్న సత్యనారాయణ రెడ్డి నివాసానికి వెళ్లిన ఆయన, ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి ఆరోగ్య సమస్యల గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన చికిత్స, అవసరమైన వైద్య సేవలపై ఆరా తీశారు. అనారోగ్యంతో మనోధైర్యం కోల్పోవద్దని చెప్పారు. త్వరగా కోలుకునేలా తగిన వైద్య సహాయం అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. అవసరమైతే మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తూ నిరంతరం శ్రమించే పాత్రికేయులు అనారోగ్యానికి గురైనప్పుడు వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యత అని అన్నారు. సత్యనారాయణ రెడ్డి త్వరగా పూర్తి స్థాయిలో కోలుకుని మళ్లీ తన వృత్తి బాధ్యతల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి పూజల హరికృష్ణ, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకుడు మహిపాల్ రెడ్డి, నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, చిన్నకోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్, కాంగ్రెస్ నాయకులు తాడూరి శ్రీనివాస్ గౌడ్, బొమ్మల యాదగిరి, రాచమల్ల బంగారి రెడ్డి, అత్తు ఇమామ్, కలీమొద్దీన్, సీనియర్ జర్నలిస్టులు నాయిని సంజీవ రెడ్డి, మహేశ్, చిటుకుల మైసా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మైనంపల్లి హనుమంతరావు రాక సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్టులు ఆయనకు స్వాగతం పలికారు. సత్యనారాయణ రెడ్డి త్వరగా కోలుకోవాలని అందరూ ఆకాంక్షిస్తూ ఆయనకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావును సత్యనారాయణ రెడ్డి శాలువాతో సత్కరించారు.

# రంగ రంగ వైభవంగా దోమకొండలో బోనాల పండగ

**కామారెడ్డి, ఆగస్టు 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**





కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ రంగ రంగ వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఉజ్జయిని మహంకాళి మొదటి మహంకాళి ఆలయం కాగా రెండవ ఆలయంగా దోమకొండ ఆలయానికి పేరు ఉంది. ప్రతి సంవత్సరం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర రోజే దోమకొండలో రంగ రంగ వైభవంగా విద్యుత్ దీపాలు అలంకరించిన ఆలయ ప్రాంగణంలో బోనాల పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఏడంతస్తుల బోనం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరంతా తిప్పుతారు అనంతరం ఆలయ ఆవరణలో రంగం కార్యక్రమం పచ్చికొండపై నిలుచు అని ఒక మహిళ సంవత్సర కాలంలో జరగబోయే బహుశవాణి వినిపించడం జరిగింది. గావ్ కార్యక్రమం నిర్వహించి మేకను నోటితో కొరికి విసిరివాలయం జరిగింది అనంతరం చటాలు ధరించిన పోతరాజు డబ్బు వాయిద్యాలతో గ్రామంలో తిరుగుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీడియోకాలిక రోగాలతో మానసిక రోగాలతో బాధపడుతున్న వారు పోతరాజుతో చటాల్తో కొట్టించుకుంటారు. అనంతరం గ్రామంలోని అన్ని వర్గాలు కులాల మహిళలు అలంకరించిన బోనాలను వరుసక్రమంగా 12 గంటల నుండి నాలుగు గంటల వరకు ఒక దాటిగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించారు. ఇవి చావాలని పిలిపించడానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు హైదరాబాద్ బొంబాయి మహారాష్ట్ర కామారెడ్డి వంటి పట్టణాల్లో గల గ్రామస్తులు సైతం వారి బంధువులు ఇక్కడికి ఉత్సవాలలో పాల్గొంటున్నారు. గ్రామంలో కార్లు వాహనాలతో సందడి వాతావరణం నెలకొంది ఆలయ ఆవరణ భక్తులతో నిండిపోయింది. చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాలలో ఆలయ కమిటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి తో పాటు సభ్యులు ఈవో ప్రభు గ్రామ సర్పంచ్ ఐరన్ నరసయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు ఇలియాస్, గ్రంథాలయ సంస్థల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పిసిసి కార్యదర్శి ఇంద్రగరణ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుమల్ గౌడ్ శంకర్ రెడ్డి అనంతరెడ్డి నర్సారెడ్డి, స్థానిక చేనేత సంఘం చైర్మన్ బత్తిని సిద్ధ రాములు ఉపసర్పంచ్ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, తాటిపల్లి శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ ప్రధాని విపి సింగ్ ఫోటో పార్లమెంట్ భవనం లో పెట్టాలి

**-భారత రత్నను ఇవ్వాలి**

**-రాజ్యాంగ పరిరక్షణ వేదిక డిమాండ్. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నూనెల ఆచార్య**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక)**

మండల్ కమిషన్ సిఫారసులను ఓ బి సి రిజర్వేషన్స్ అమలుకు కృషి చేసిన విపి సింగ్. బాబా సాహెబ్ అంబేద్కర్ కి భారతరత్న ను ఇవ్వడం జరిగింది. అందరి ప్రధాన మంత్రులు ఫోటోలను పార్లమెంట్ లో పెట్టి, ఓ బి సి లకు రిజర్వేషన్స్ , మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయడానికి పూనుకున్న ప్రధాని విపి సింగ్ ఫోటో పెట్టక పోవడం దుర్మార్గం. ఓ బి సి వారు పార్లమెంట్ లో సభ్యులుగా ఉన్న వారి పార్టీలు ఉన్న డిమాండ్ చేసి పెట్టించడానికి కృషి చేయక పోవడం విచారకరం. వారి ఫోటోను పార్లమెంట్ భవనంలో, సెంట్రల్ హాల్ లో పెట్టించాలి.



## స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహబంధాలను గుర్తు చేసుకున్న గూడ రమేష్ రెడ్డి



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02,తెలంగాణ పత్రిక**

స్నేహితుల దినోత్సవం సందర్భంగా సామాజిక సేవలో, పాత్రికేయ రంగంలో ప్రజలకు సేవలందిస్తున్న గూడ రమేష్ రెడ్డి తన బాల్య స్నేహితులు, పాఠశాల సహచరులు, జర్నలిస్టు మిత్రులు, సామాజిక సేవలో పరిచయమైన స్నేహితులు, శ్రేయోభిలాషులు మరియు తన జీవిత ప్రయాణంలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జీవితంలో మనం సంపాదించే గొప్ప సంపద నిజమైన స్నేహితులే. ధనం, హోదా, అధికారం శాశ్వతం కావు. కానీ కష్టకాలంలో చేయి పట్టి నిలబెట్టే స్నేహితులు జీవితాంతం మనతోనే ఉంటారు. స్నేహం అనేది రక్త సంబంధం కాకపోయినా, హృదయాలను కలిపే పవిత్ర బంధం" అని అన్నారు. తన బాల్య దశ నుంచి నేటి వరకు ప్రతి అడుగులోనూ తనకు అండగా నిలిచిన స్నేహితులను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. పాఠశాల రోజుల్లో కలిసి చదువుకున్న క్లాస్‌మేట్స్, జీవితంలో ఎన్నో మధుర జ్ఞాపకాలను పంచుకున్న బాల్య మిత్రులు, పాత్రికేయ రంగంలో ప్రోత్సాహం అందించిన మీడియా మిత్రులు, సామాజిక సేవలో సహకరించిన మిత్రులు, కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన ఆత్మీయులను ప్రత్యేకంగా అభినందించారు. తన జీవితంలో ఎదురైన ఎన్నో సవాళ్ల సమయంలో స్నేహితులు అందించిన ధైర్యం, ప్రోత్సాహం, సహకారం తనకు ఎంతో బలాన్ని ఇచ్చాయని గూడ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. నిజమైన స్నేహం అనేది ప్రతిఫలం ఆశించదని, ఒకరి ఆనందంలో మరొకరు సంతోషపడటం, అవసరమైన సమయంలో తోడుగా నిలవడమే అసలైన స్నేహమని అన్నారు. భారతీయ సంస్కృతిలో శ్రీకృష్ణుడు--కుచేలుల స్నేహం నిస్వార్థ ప్రేమకు, విశ్వాసానికి చిరస్థాయి ఉదాహరణ అని పేర్కొంటూ, నేటి యువత కూడా అలాంటి విలువలను ఆచరించాలని ఆయన కోరారు. సోషల్ మీడియా సందేశాలకే పరిమితం కాకుండా, స్నేహితులతో ప్రత్యక్షంగా ఆప్యాయతను పంచుకోవడం, వారి కష్టసుఖాల్లో భాగస్వాములు కావడం ద్వారా స్నేహబంధాలు మరింత బలపడతాయని సూచించారు. చివరిగా, తనకు అండగా నిలుస్తున్న ప్రతి స్నేహితుడికి, క్లాస్‌మేట్స్‌కు, మీడియా మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, "నా జీవిత ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన ప్రతి స్నేహితుడికి హ్యాపీ ఫ్రెండ్షిప్ డే. మీ అందరి స్నేహం ఇలాగే చిరకాలం కొనసాగాలని, మీరు ఆరోగ్యంగా, ఆనందంగా, విజయవంతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని గూడ రమేష్ రెడ్డి తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం



**జగిత్యాల, ఆగస్టు 2 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు డిక్కి జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో తహసీల్ చౌరస్తాలోని భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తపాస్ అధ్యక్షుడు బోయినపల్లి ప్రసాద్ రావు కొక్కుల రాజేష్ జనరల్ సెక్రటరీ కలసి పూలమాలతో నివాళ్లులు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు సమానత్వం న్యాయం సామాజిక సంస్కరణలలో వారి ఆలోచనలు ఆశయాలు ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కోరారు. అంబేద్కర్ గురించి విస్తృతంగా తెలుసుకొనుటకు స్వచ్ఛందంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య ఆనంతుల కాంతారావు గొడిసెల అశోక్ రాజ్ చిత్తారి ప్రభాకర్ కంటె అంజయ్య ముద్దమల్ల ఆనంద్ ప్రవీణ్ కుమార్ దాసరి లచ్చయ్య సుంకరిపల్లి అశోక్ బొల్లం ప్రభాకర్ రుద్ర మనోహర్ సంకె మహేష్ దుమాల గంగాధర్ బొట్ల విజయ్ రతన్ బోనగిరి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కుల సంఘ సోదరులు మాజీ విఠల్ రెడ్డికి ఆత్మీయ సన్మానం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక)

నర్సాపూర్ మండలంలోని గొల్లమాడ గ్రామంలో ఈరోజు మున్నూరు కాపు సంఘ భవనంలో మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డికి సన్మానించడం జరిగింది. నూతన కుల సంఘ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ విషయాన్ని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గౌరవనీయులు శ్రీ జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ చెన్న వసంత లస్మయ్య, మాజీ సర్పంచ్ పాపేన్ రాజేశ్వర్,మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెన్న రాములు,మాజీ జడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు, నడుకూడ సుదర్శన్, చెన్న ఎఱ్ఱన్న, లంబాడి గజేందర్, సకిండ్ల గిరిధారి, నాకిడి నర్సయ్య ఎలిశెట్టి నరేందర్, కాపెల్లి లక్ష్మణ్, కాపెల్లి శ్రీను,లంబాడి భూపతి, చెన్న లింగం, సంతోష్, అలీం, సలీమ్, చాకలి విట్టల్,రవి మరియు కుల సంఘ సోదరులు, గ్రామస్థులు ఉన్నారు.

## శక్తి టెంపుల్‌లో భక్తులకు అన్నప్రసాదం

-దుర్గామాత, మహాలక్ష్మి, సరస్వతి అమ్మవార్ల సన్నిధిలో భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02,తెలంగాణ పత్రిక



శక్తి టెంపుల్‌లో దుర్గామాత, మహాలక్ష్మి మాత, సరస్వతి మాతల సన్నిధిలో భక్తులకు అన్నప్రసాదం (అన్నదానం) కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అనే భావనతో భక్తులకు అన్నదాన సేవ నిర్వహించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. భక్తులకు సేవ చేయడం ద్వారా అన్నపూర్ణ మాత ఆశీస్సులు లభిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని భక్తులు ప్రశంసిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, సాయికుమార్, సాన్విక రెడ్డి, దినేష్, శివ, ఎర్ర రవి, నాగరాజు తదితరులు పాల్గొని అన్నదాన సేవలో పాల్గొన్నారు.

**కార్యక్రమం అనంతరం "అన్నపూర్ణ మాతాకీ జై" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.**

## బుద్ధుని మార్గంలో పయనించాలి

-బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే రమేష్ బాబు

ముథోల్: 02ఆగస్టు (తెలంగాణ పత్రిక)



ప్రపంచానికి శాంతి అహింసాయుత మార్గం చూపిన గౌతమ బుద్ధుని మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని భారతీ య బౌద్ధమహాసభ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే రమేష్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని నాగర్జున నగర్ లో భారతీయ బౌద్ధమహాసభ ఆధ్వర్యంలో ఆదివారం వర్షావాజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌతమ బుద్ధుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూజలు చేసి నివాళు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని ఉన్నతికి బుద్ధుని బోధనలు అనుసరణీయమన్నారు. బుద్ధుడు బోధించిన త్రికరణలు, పంచశిలాలు, అష్టాంగ మార్గము, నాలుగు ఆర్య సత్యాలు ఆచరించి సుఖవంతమైన జీవితానికి బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ప్రజ్ఞ, శిల్, మైత్రి, కరుణ, ముదిత భావాలను పెంపొందించుకోవాలన్నారు. ముఖ్యంగా యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నతమైన ఆశయంతో ముందుకు వెళ్లాలన్నారు. వర్షావాస్ ముఖ్య ఉద్దేశం బుద్ధుని బోధనలు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా గ్రంథ పఠనం చేయడమేనని అన్నారు. విద్యతోనే సర్వతోమ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గడపాలే, నాగయణ్, సాయినాథ్ దేవకే ఆయా మండలాల భారతీయ బౌద్ధమహాసభ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టంలో చేయూతే నిజమైన స్నేహం

-స్నేహితుల దినోత్సవాన మానవత్వాన్ని చాటిన కీసర జడ్పిహెచ్ఎస్ 2010--11 బ్యాచ్ విద్యార్థులు

-ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సహచరుడు సిహెచ్ మధుకు రూ.30 వేల అండ.. స్నేహానికి సరికొత్త నిర్వచనం ఇచ్చిన పూర్వ విద్యార్థులు

మేడ్చల్ ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక:-



కాలం మారొచ్చు... జీవితాలు మారొచ్చు... కానీ నిజమైన స్నేహం మాత్రం ఎప్పటికీ మారదని మరోసారి నిరూపించిన హృదయాన్ని హత్తుకునే సంఘటన కీసరలో ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా చోటుచేసుకుంది. 2010--11 విద్యా సంవత్సరంలో కీసర జెడ్పీహెచ్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు, తమ సహచరుడు సిహెచ్ మధు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడని తెలుసు కున్న వెంటనే స్నేహితులందరూ ఒక్కటయ్యారు. ఎవరు చెప్పకుండానే తమకు చేతనైనంత విరాళం అందించి, మొత్తం రూ.30,000 సేకరించి మధుకు అందజేశారు. పాఠశాల రోజులలో కలిసి నవ్వుకున్న స్నేహితులు... జీవిత పోరాటంలో ఒకరు కష్టాల్లో ఉన్నారని తెలిసిన క్షణంలో ఆయనను ఒంటరిగా వదిలేయకుండా అండగా నిలవడం అక్కడి వారిని కదిలించింది. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు... "నీవు ఒంటరివి కావు... మేమంతా నీ వెంటే ఉన్నాం" అనే భరోసాను అందించిన అపురూప క్షణంగా నిలిచింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, "స్నేహితుల దినోత్సవం రోజున సందేశాలు పంపడం, ఫొటోలు పంచుకోవడం కంటే కష్టాల్లో ఉన్న స్నేహితుడికి చేయూతనివ్వడం గొప్ప విషయం. మధు మా మిత్రుడు మాత్రమే కాదు... మా కుటుంబ సభ్యుడు. అతనికి ఎలాంటి అవసరం వచ్చినా మా 2010--11 బ్యాచ్ ఎప్పుడూ అండగా ఉంటుంది" అని భావోద్వేగంగా తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వేలాది శుభాకాంక్షలు, పోస్టులు వైరల్ అవుతున్నా... ఒక స్నేహితుడి జీవితంలో ఆశాకిరణంగా నిలిచే సహాయం చేయడం ఎంతో విలువైనదని ఈ పూర్వ విద్యార్థులు తమ చేతలతో నిరూపించారు. వారి సేవాభావాన్ని స్థానికులు, గ్రామ పెద్దలు, పలువురు అభినందిస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. స్నేహం అనేది కేవలం జ్ఞాపకాలకే పరిమితం కాదని... అవసరమైన సమయంలో చేయి అందించి కన్నీరు తుడవడమే నిజమైన స్నేహమని కీసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010--11 బ్యాచ్ మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. నేటి స్వార్థపూరిత సమాజంలో ఈ అపురూప ఘటన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చే మానవీయ సందేశంగా నిలిచింది.

## కులమతాలకు అతీతంగా కండ్లకోయలో పెద్దమ్మ బోనాలు ఘనంగా

-299వ డివిజన్‌లో భక్తి వెల్లువ.. ప్రజల సుఖశాంతి, సమృద్ధి వర్షాలు, రైతుల పంటల కోసం ప్రత్యేక ప్రార్థనలు

-వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, వేలాది మంది భక్తుల పాల్గొనడం విశేషం

మేడ్చల్, ఆగస్టు 2 (తెలంగాణ పత్రిక-





ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 299వ డివిజన్ పరిధిలోని కండ్లకోయ పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాం ు. పట్టణంలోని శ్రీ పెద్దమ్మ అమ్మవారి ఆల యం భక్తజన సందోహంతో కళకళలాడగా, కుల మతాలకు అతీతంగా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. డప్పు వాయిద్యాలు, భక్తి గీతాలు, మహిళల బోనాల ఊరేగింపులతో ఆలయ పరిసరాలు ఆధ్యా త్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

-ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు

అమ్మవారి కృపతో పట్టణ ప్రజలందరూ సుఖసం తోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు బాగా పండాలని, గ్రామాల్లో సుభిక్షం నెలకొనాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

-రాజకీయాలకు అతీతంగా నాయకుల పాల్గొనడం

డివిజన్‌కు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు కలిసి అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బోనాల పండుగ ప్రజల ఐక్యతకు, తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతీకగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కందాడి నరేందర్ రెడ్డి, కర్రోళ స్వామి, ఎస్. రవీందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎస్. కృష్ణ గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఎస్. రాజేందర్ ముదిరాజ్, టి. వెంకటేష్ ముదిరాజ్, టి. శ్రీనివాస్ ముదిరాజ్, వై. ప్రభాకర్, పి. వీరాస్వామి పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు టి. పెంటేష్ ముదిరాజ్, టి. భిక్షపతి ముదిరాజ్, ఎస్. నరేందర్ ముదిరాజ్, కె. సత్యనా రాయణ ముదిరాజ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు కె. శ్రీకాంత్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు జె. శివ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అల్లి సుధాకర్ ముదిరాజ్, డైరెక్టర్లు ఎస్. కిషోర్ ముదిరాజ్, టి. బాబు ముదిరాజ్, సభ్యులు ఏ. శ్రీనివాస్ గౌడ్, కర్రోళ హరికృష్ణ, కర్రోళ సంతోష్, వీరేష్, బి. శ్రీనివాస్, ఎర్రోళ్ల శ్రీశైలం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

-భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం

మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు మోసుకొచ్చి అమ్మవారికి సమర్పించగా, యువత, వృద్ధులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల జైజై ధ్వానాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కండ్లకోయ పట్టణ ప్రజల ఐక్యత, తెలంగాణ సాంప్రదాయాల పట్ల ఉన్న గౌరవాన్ని ఈ బోనాల వేడుకలు మరోసారి చాటిచెప్పాయి. 299వ డివిజన్ కండ్లకోయలో వైభవంగా పెద్దమ్మ బోనాలు కులమతాలకు అతీతంగా ప్రజల భారీ పాల్గొనడం ప్రజల శ్రేయస్సు, సమృద్ధి వర్షాలు, రైతుల పంటల కోసం ప్రత్యేక పూజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధుల హాజరు భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది..

## ఆగస్టు 9 న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని జయప్రదం చేయండి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక)



ఆగస్టు 9 వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని పట్నాపూర్ రాయి సెంటర్ లో సర్మేడి ఆడేం భీంరావ్ అధ్యక్షతన ఆదివాసీ గ్రామాల పటేల్ లు ఉద్యోగులు ఉద్యోగా సంఘాల నాయకులు సర్పంచ్ లు వివిధ గ్రామాల ప్రజలతో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడుతూ బోథ్ మండల కేంద్రం లోని కొమురం భీమ్ విగ్రహం వద్ద జరుపుకునే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ను ఆదివాసులందరు ఒక పండుగలాగా జరుపుకోవాలని ఆదివాసుల సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబి చేలా నిర్వహించాలని పిలుపునిచ్చారు మండలం లోని ఆదివాసీ గ్రామాల పటేల్ లు అధిక సంఖ్యలో ప్రజలను తీసుకుని వచ్చే బాధ్యత తీసుకొని అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు మరియు ఉద్యోగ సంఘాల బాద్యులు ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు మరియు యువజన సంఘాల నాయకులు యువకులు మరియు మహిళా సంఘ నాయకురాలు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆగస్టు 9 వ తేదీన జరుపుకొనే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో లింగాపూర్ సర్మేడి నైతం కృష్ణ కనక అమృత్ రావు కరత్వాడ సర్పంచ్ దుర్వ విశ్వశ్వర్ రావు నాగపూర్ సర్పంచ్ మాడవి దేవరావు పిప్పల్దారి సర్పంచ్ కృష్ణ పట్నాపూర్ మాజీ సర్పంచ్ తొడసం గోపాల్ మంగ్రప మహేష్ పటేల్ ఆడేం పొల్లన్న అందుర్ పటేల్ మరియు వివిధ గ్రామాల పటేల్లు ప్రజలు పాల్గొన్నారు

# ప్రజల గొంతుకగా తెలంగాణ పత్రిక

-అడవి రామవరంలో తాగునీటి సమస్యకు పరిష్కారం

ఆళ్లపల్లి ఆగస్టు2 (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏజెన్సీ అడవి రామవరం గ్రామంలో తలెత్తిన తాగునీటి సమస్యను అధికార యంత్రాంగం వెంటనే పరిష్కరించింది. గ్రామంలోని వాటర్ సప్లై మోటార్ సాంకేతిక కారణాల వల్ల పాడైపోవడంతో గ్రామ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని "తెలంగాణ పత్రిక"లో నిన్న కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి ఈరోజు గ్రామానికి చేరుకున్నారు.



సాంకేతిక సిబ్బందితో పాడైన మోటార్ ను రిపేర్ చేయించి, గ్రామ ప్రజలకు ఎలాంటి ఆటంకం లేకుండా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అడవి రామవరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ సమస్యను వెంటనే పరిష్కరించినందుకు అధికార యంత్రాంగానికి, అలాగే ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన "తెలంగాణ పత్రిక"కు కృతజ్ఞతలు తెలిపారు "తెలంగాణ పత్రిక"ఎల్లప్పుడూ ప్రజల గొంతుకగా నిలుస్తుంది అని ప్రజలు అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# జైనథ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయన్ని ప్రారంభించిన మాజీ ఎంపీ సోయం బాపూరావు

-జైనథ్ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక)

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు హాజరయ్యారు. ముందుగా గ్రామనికి చేరుకున్న నాయకులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం పార్టీ బలోపేతం కోసం దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సోయం బాపూరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కృషితోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తోనే ఆదిలాబాద్ జిల్లా కు ఎయిర్పోర్ట్ మంజూరు అయ్యిందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడే ఆదిలాబాద్ జిల్లా కు విమానాశ్రయం కోసం అప్పటి కేంద్ర మంత్రులకు ప్రధాని కి వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని తానే బీజం వేశానని గుర్తు చేశారు. దానికి సాక్షం ఇప్పటి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కానీ స్థానిక ఎమ్మెల్యే బీజేపీ నాయకులు తామే ఆదిలా బాద్ కు విమా నాశ్రయం తెచ్చుమని గొప్పలు చెప్పుకో వడం సిగ్గు చెటని విమర్శి ంచారు. అభివృద్ధి కార్యక్ర మలు కాంగ్రెస్ పార్టీ చేస్తే స్థానిక ఎమ్మెల్యే శంకర్ తానే చేస్తున్నానని చెప్పడం విడ్డురంగా ఉందాన్నారు. కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డులు, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని దీన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల వద్దకు తీసుకెళ్లి వివరించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే ను ఓడగొట్టడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు సైనికుల్లా పని చెయ్యా లన్నారు. దేశంలో ఏ రాష్టంలో లేకుండా తెలంగాణ రాష్టంలో జొన్న మొక్క జొన్న లు కొనుగోలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆదిలాబాద్ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చేర్మెన్ బోరంచు ప్రశాంత్ రెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ చేర్మెన్ అల్లు అశోక్ రెడ్డి, మండల అధ్యక్షులు జగదీష్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, మాధవ్ పటేల్, గీమ్మ సంతోష్, గోవర్ధన్ రెడ్డి, బెజ్జంకి అనిల్,మల్యాల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ సామాజిక వర్గానికి చెందిన అధ్యాపకుడిని లక్ష్యంగా వేధింపులా?

-ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్రిక్త పరిస్థితులు

-విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : ఎమ్మార్పీఎస్ డిమాండ్

కొత్తగూడెం, ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన మెటలర్జీ లెక్చరర్ మల్లికార్జునను కొందరు ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని మానసిక వేధింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థుల మధ్య తీవ్ర చర్చ సాగుతోంది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, కళాశాల ప్రిన్సిపల్ కరుణాకర్, ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇన్‌చార్జ్ హెచ్‌వోడీ జె. శ్రీనివాస్, మెకానికల్ లెక్చరర్ ఎం. కృష్ణ కలిసి లెక్చరర్ మల్లికార్జునపై పరిపాలనా ఒత్తిడి తీసుకురావడం, అవమానకరంగా ప్రవర్తించడం, విధి నిర్వహణలో ఇబ్బందులు కల్పించడం వంటి చర్యలకు పాల్పడుతు న్నారని ఆరోపించారు. మల్లికార్జున మాదిగ సామాజిక వర్గానికి చెందిన అధ్యాపకుడు కావడంతోనే ఆయనను ప్రత్యేకంగా టార్గెట్ చేస్తున్నారని, ఇతర అధ్యాపకులకు వర్తించని విధానాలను ఆయనపై మాత్రమే అమలు చేస్తున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. విధి నిర్వహణలో అనవసర జోక్యం చేసుకోవడం, చిన్న విషయాలను పెద్ద సమస్యలుగా చూపించడం, పరువు దెబ్బతీసే ప్రయత్నాలుజరుగుతున్నాయని కూడా ఆరోపించారు. ఈ వ్యవహారంపై పలుమార్లు కళాశాల యాజమా న్యానికి ఫిర్యాదు చేసినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని, పైగా ఒత్తిడి మరింత పెరిగిందని బాధితుడు పేర్కొన్నట్లు సమాచారం. దీంతో కళాశాల వాతావరణం ఉద్రిక్తంగా మారిందని చెబుతున్నారు. ఈ ఘటనపై అఖిల భారత బహుజన విద్యార్థి సంఘ నాయకులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. మాదిగ సామాజిక వర్గానికి చెందిన అధ్యాపకుడిపై కుల వివక్ష, మానసిక వేధింపులు జరిగాయా అనే కోణంలో సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికి తీయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎమ్మార్పీఎస్ నాయకులు స్పందిస్తూ, రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులకు విరుద్ధంగా ఎవరైనా కుల వివక్షతో వ్యవహరిస్తే అది అత్యంత తీవ్రమైన అంశమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళనకరమని, జిల్లా కలెక్టర్, సాంకేతిక విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని స్వతంత్ర విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. బాధిత అధ్యాపకుడికి పూర్తి రక్షణ కల్పించి, విధులు ప్రశాంతంగా నిర్వహించే వాతావరణాన్ని కల్పించాలని కోరింది. అయితే, ఈ ఆరోపణలపై కళాశాల ప్రిన్సిపల్ కరుణాకర్, జె. శ్రీనివాస్, ఎం. కృష్ణ లేదా కళాశాల యాజమాన్యం నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. అధికారిక విచారణ అనంతరం పూర్తి వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని సమాచారం.



# కొత్తగూడెంలో వైభవంగా బూడిద గడ్డ బస్తీ మహంకాళి బోనాలు







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 2

కొత్తగూడెంలోని బూడిద గడ్డ బస్తీలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి ఆషాడ మాస బోనాల జాతర మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా ఆలయంలో నరేంద్ర భవాని ఆధ్వర్యంలో పూజారులు. కటకం సాయి ప్రవీణ్ శర్మ, చావలి భాను కుమార్ శర్మ, కపిలవాయి అనిల్ కుమార్ శర్మ, రఘునాథ ఆచార్యులు, ప్రత్యేక పూజలు, చండీ హోమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొత్తగూడెం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక శోభ శివసత్తుల పూనకాలు ఆషాడ బోనాల పురస్కరించుకుని డిజె సౌండ్లు, మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో మహిళలు సాంప్రదాయబద్ధంగా తలపై బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల కోలాహలం, శివసత్తుల విన్యాసాలు, నృత్యాలు మరియు భక్తుల పూనకాలతో మహంకాళి ఆలయ ప్రాంగణం పూర్తిగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేశారు. జాతరను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు బాల పాసి, సత్యనారాయణ పాసి, హీరా పాహి,బాబా దిన్ పాసి భక్తుల కోసం భారీ ఎత్తున 'నారాయణ సేవ' మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. బౌన్సర్లు భక్తులను క్యూలైన్ల లో పంపుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అమ్మవారి దర్శనం కల్పించేందుకు వీలు కల్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రాసదం ఏర్పాటు చేశారు.

# స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులకు పొలాస నరేందర్ శుభాకాంక్షలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02,తెలంగాణ పత్రిక

స్నేహితుల దినోత్సవం సందర్భంగా వేములవాడ మాజీ సర్పంచ్, ధర్మకర్త, సెస్ డైరెక్టర్ పొలాస నరేందర్ తన బాల్య మిత్రులు, సహ విద్యార్థులు, రాజకీయ సహచరులు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "స్నేహం అనేది జీవితంలో అత్యంత విలువైన బంధం. స్నేహం బలంగా, పవిత్రంగా, నిస్వార్థంగా, నిజాయితీగా ఉంటే జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలుగుతాయి" అని పేర్కొన్నారు. బాల్య దశలో తనతో కలిసి ఆటలాడిన స్నేహితులను, విద్యార్థి దశలో మొదటి తరగతి నుంచి డిప్లొమా ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ వరకు ఒకే తరగతి గదిలో, ఒకే బెంచ్‌పై కలిసి



చదువుకున్న మిత్రులను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. అలాగే 1984 నుంచి సుమారు 42 సంవత్సరాలుగా రాజకీయ ప్రయాణంలో తనతో కలిసి నడిచిన సహచరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జీవిత ప్రయాణంలో ప్రతి సందర్భంలో తనకు అండగా నిలుస్తూ, అన్ని రంగాల్లో సహాయ సహకారాలు అందిస్తున్న ప్రాణ స్నేహితులు, శ్రేయోభిలాషులు, మీడియా మిత్రులు, అభిమానులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకుంటూ, పరస్పర ప్రేమ, విశ్వాసం, సహకారంతో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పొలాస నరేందర్ ఆకాంక్షించారు.

# బాల్య మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

-రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేత




నంగునూరు, ఆగస్టు 2(తెలంగాణ పత్రిక):

నంగునూరు మండలం నర్మెట గ్రామానికి చెందిన గట్టు సిద్ధులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగి పోయింది. ఈ విషాద సమయంలో బాల్య మిత్రులు మానవత్వాన్ని చాటారు. కుటుంబానికి అండగా నిలిచారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం అంత ఒకచోట చేరారు. తమ బాల్య మిత్రుడు సిద్ధులు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి తమ వంతుగా రూ. 10,000ల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చల్లారం నవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, కిశోర్, దశరథం, అయిలయ్య, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, శేఖర్, మల్లారెడ్డి తదితరులు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితుడిని కోల్పోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్నేహం అనేది కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా నిలవడమేనని చెప్పారు., సిద్ధులు కుటుంబానికి తమవంతు సహాయం చేయడం ద్వారా ఆ బంధాన్ని చాటుకున్నామని వారు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి కొంతైనా ఊరటనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్నేహితులు చూపిన ఈ మానవీయ స్పందనను స్థానికులు అభినందించారు. ఆపదలో ఆదుకునే ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం

-మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సందడి




ముథోల్:ఆగస్టు2(తెలంగాణ పత్రిక )

మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని, స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. పలువురు యువకులు, విద్యార్థులు కలిసి కేక్‌లు కట్ చేసి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. స్నేహం జీవితంలో ఎంతో విలువైనదని, కష్టసుఖాల్లో తోడుగా నిలిచే నిజమైన స్నేహితులను గౌరవించాలని పలువురు పేర్కొన్నారు. స్నేహితులతో కలిసి ఫొటోలు దిగుతూ సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు పంచుకున్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో స్నేహితుల దినోత్సవ వేడుకలు సందడిగా సాగాయి.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు: మొక్కలకు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టిన రాక్‌స్టార్ యూత్

కోదాడ టౌన్, ఆగస్టు 02, తెలంగాణ పత్రిక :

పట్టణంలోని 22వ వార్డులో స్నేహితుల దినోత్సవ (ఫ్రెండ్‌షిప్ డే) వేడుకలను రాక్‌స్టార్ యూత్ టీమ్ సభ్యులు ఆదివారం వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులందరూ కలిసి వార్డు ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తాము నాటిన మొక్కలను స్నేహితులుగా భావిస్తూ వాటికి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టడం విశేషం. ఈ సందర్భంగా రాక్‌స్టార్ యూత్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని, కేవలం మనుషులకే కాకుండా ప్రకృతికి కూడా మనం స్నేహితులుగా మారాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షిస్తామని వారు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు రాక్‌స్టార్ యూత్ టీమ్ సభ్యులు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అత్వెల్లిలో ఆధ్యాత్మిక శోభ... భక్తి పారవశ్యంలో పోచమ్మ--దుర్గమ్మ బోనాలు

**–ఆషాఢ వేడుకల్లో ఊరంతా అమ్మవారి నామస్మరణ... సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల ఉత్సవం**



మేడ్చల్ ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి లో ఆషాఢ మాసం రాగానే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల సంబరాలు గ్రామీణ ప్రాంతాల్లో వైభవంగా ప్రారంభమవుతాయి. అదే ఉత్సాహం, అదే భక్తిశ్రద్ధతో మనోహరాబాద్ మండలం అత్వెల్లి గ్రామంలో ఆదివారం శ్రీ పోచమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.

**తెల్లవారుజాము నుంచే భక్తుల సందడి**

వేకువజాము నుంచే మహిళలు సంప్రదాయ చీరలు ధరించి, పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించిన బోనాలను తలపై మోసుకుంటూ ఆలయానికి చేరుకున్నారు. డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ సాగిన బోనాల ఊరేగింపు గ్రామ వీధుల్లో భక్తి పారవశ్యాన్ని నింపింది.

**అమ్మవారికి ప్రత్యేక పూజలు**

ఆలయంలో పోచమ్మ, దుర్గమ్మ అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హారతులు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, గ్రామంపై అమ్మవారి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని మొక్కులు చెల్లించారు.

**కులమతాలకు అతీతంగా పాల్గొన్న గ్రామస్తులు**

ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు కులమత భేదాలకు అతీతంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పారు. మహిళలు, యువత, చిన్నారులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేశారు.

ఆధ్యాత్మిక వాతావరణంలో గ్రామం

బోనాల ఊరేగింపుతో అత్వెల్లి గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఆలయ పరిసరాలు రంగురంగుల అలంకరణలతో కళకళలాడగా, భక్తుల రద్దీతో గ్రామమంతా సందడిగా మారింది. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

**తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక**

తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవాలైన గ్రామదేవతలకు కృతజ్ఞతగా నిర్వహించే బోనాల పండుగ ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో కొనసాగుతూనే ఉంది. అత్వెల్లిలో జరిగిన ఈ బోనాల వేడుకలు తెలంగాణ ఆధ్యాత్మిక సంప్రదాయాల గొప్పతనాన్ని మరోసారి ప్రతిబింబించాయి. గ్రామస్థుల భక్తి, ఐక్యత, సంప్రదాయాల పట్ల ఉన్న అనుబంధానికి ఈ ఉత్సవాలు నిదర్శనంగా నిలిచాయి.



## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు.. ప్రాణాలను కాపాడుకోండి : గూడ రమేష్ రెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02,తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు, తన శ్రేయోభిలాషులు, స్నేహితులు, మిత్రులందరికీ సామాజిక కార్యకర్త గూడ రమేష్ రెడ్డి హృదయపూర్వక విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుని విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."మన కోసం ఇంట్లో అమ్మ, నాన్న, భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుంటారు. ఒక్క నిర్లక్ష్య నిర్ణయం కుటుంబాలను విషాదంలోకి నెట్టేస్తుంది. కాబట్టి మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలి" అని ఆయన కోరారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని, ఈ అవగాహన సందేశాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేసి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని గూడ రమేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## గొల్లమడ గ్రామంలో మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి విస్తృత సాయి పర్యటన

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక)

మాజీ శాసనసభ్యులు మాట్లాడుతు గొల్లమడ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద కళ్యాణ మండపానికి 45 లక్షల రూపాయలు మరియు శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద 32 లక్షల రూపాయలు మంజూరు చేయించనని అన్నారు. శ్రీ పెద్ద హనుమాన్ మందిరం నిర్మాణం కోసం 24 లక్షల రూపాయలు శాంక్షన్ అయినవని ఆరు లక్షల రూపాయలు కాంట్రిబ్యూషన్ అమౌంట్ కట్టిన తర్వాత టెంపుల్ నిర్మాణం యొక్క టెండర్ ప్రక్రియ మొదలవుతుందని అన్నారు. శ్రీ బీరప్ప దేవాలయం నిర్మాణం కోసం నిధులు మంజూరు అయినవని టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని టెండర్ అప్రూవల్ కావలసి ఉంది అని అన్నారు ఈ విషయాన్ని మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



దృష్టికి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు దృష్టికి మరియు దేవాదాయ శాఖ మంత్రి గౌరవనీయురాలు శ్రీమతి కొండా సురేఖ గారి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే టెండర్ అప్రూవల్ కూడా చేయిస్తానని కురుమ కుల సంఘ సోదరులకు హామీ ఇచ్చారు. నాయక పోడు కుల సంఘ భవన నిర్మాణశీ ను పరిశీలించరు కుల సంఘ సోదరులు మాట్లాడుతూ ఈ సంఘ భవన నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు మీ ద్వారానే మంజూరయ్యాయని మిగతా సంఘ భవన నిర్మాణం కోసం కూడా నిధులు తొందర్లోనే మంజూరయ్యేలా చూడాలని కోరారు. మాజీ శాసనసభ్యులు గారు మాట్లాడుతూ త్వరలోనే నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు మాజీ శాసనసభ్యులు వెంట స్థానిక సర్పంచ్ చెన్న వసంత లస్మయ్య, మాజీ సర్పంచ్ పాపేన్ రాజేశ్వర్,మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెన్న రాములు,మాజీ జడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు, నడుకూడ సుదర్శన్, చెన్న ఎట్టన్న, లంబాడి గజేందర్, సకిండ్ల గిరిధారి, నాకిడి నర్సయ్య కాపెల్లి లక్ష్మణ్, కాపెల్లి శ్రీను,లంబాడి భూపతి,సంతోష్, అలీం, సలీమ్, చాకలి విట్టల్,రవి, లక్ష్మణ్, చుంచు లక్ష్మణ్ మరియు గ్రామస్థులు ఉన్నారు.

## 'బద్లావ్ జరూరి హై' నినాదంతో జిల్లావ్యాప్తంగా ప్రజాచైతన్య యాత్రలు

**–ఆగస్టు 6 నుంచి వారం రోజుల పాటు ఊరూరా నిరసనగళం**

**–ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తాం : ఎస్కే సాబీర్ పాషా**

కొత్తగూడెం, ఆగస్టు 2 (తెలంగాణ పత్రిక):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కల్పించేందుకు ఆగస్టు 6వ తేదీ నుంచి వారం రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రజాచైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ప్రకటించారు. శనివారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్'లో యాత్రలకు సంబంధించిన ప్రచార గోడప్రతులు, కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'బద్లావ్ జరూరి హై -- మార్పు కావాలి' అనే రాష్ట్రవ్యాప్త నినాదంతో ప్రజల సమస్యలను ఎత్తిచూపుతూ గ్రామాలు, పట్టణాల్లో ప్రజాచైతన్య యాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. పాలకులు నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, దీంతో సామాన్యులు, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర



ఆర్థిక భారం పడుతోందని విమర్శించారు. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులో లేకపోవడం, రైతులకు పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ లేక తీవ్ర నష్టాలు ఎదురవుతున్నాయని అన్నారు. ఈవీఎంల నిర్వహణపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో భవిష్యత్తు ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మిక చట్టాల సవరణల పేరుతో కార్మికుల హక్కులను హరిస్తున్నారని, దళితులు, గిరిజనులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోడు భూములకు పట్టాలు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతోందని, విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం, సీతారామ ప్రాజెక్టు జలాలను రైతులకు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత, సంక్షేమ చట్టాలు అమలు చేయాలని, భూ నిర్వాసితులకు సమగ్ర పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించే ప్రజాచైతన్య యాత్రలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్.డి. సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మున్నా లక్ష్మీకుమారి, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, రేసు ఎల్లయ్య, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, ఎస్కే ఫహీం, మువ్వ వెంకటేశ్వర్లు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంకల్ప సభను జయప్రదం చేయండి

**– టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్**

ఖమ్మం జిల్లా ప్రతినిధి: ఆగస్టు 3 తెలంగాణ పత్రిక

తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 6న హైదరాబాదు ఉప్పల్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే సామాజిక తెలంగాణ సంకల్ప సభను జయప్రదం చేయాలని తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ పిలుపునిచ్చారు. సమాజంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు అదే స్థాయిలో జనాభా నిష్పత్తి ప్రకారం 50% రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ సభకు వేలాదిగా బీసీ వర్గాల ప్రజలు తరలిరావాలని, ఆదివారం ఆయన తెలంగాణ పత్రిక ప్రతినిధితో మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ భౌగోళికంగా ఏర్పడిందేగాని, ప్రజల్లో ఆర్థిక అసమానతలు తొలగిపోలేదని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి



కవితమ్మ నాయకత్వంలో బీసీలకు 50% రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడతామని తెలిపారు. పంచ జన్య పాలనతో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఒకే ఏడాదిలో నాలుగు లక్షల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు ఉచిత విద్య, ఉచిత వైద్యం, మహిళా సాధికారిత, నిరుద్యోగులకు 2 లక్షల నుండి 20 కోట్ల వరకు రుణ సౌకర్యాలతో స్కిల్ డెవలప్మెంట్ ఉపాధి అవకాశాలు, రైతు నిర్ణయించిన ధరకే పంట కొనుగోలు విధానాన్ని కల్పిస్తామని, అసమానతలు లేని తెలంగాణని నిర్మిస్తామని అన్నారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో జరిగినంత అవినీతి, రేవంత్ రెడ్డి మూడేళ్ల పాలనలో జరిగిందని విమర్శించారు. ఆగస్టు 6 జయశంకర్ సార్ జయంతి సందర్భంగా సామాజిక న్యాయ సంకల్ప సభ హైదరాబాదులో జరగనుందని ఈ సభకు సబ్బండ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. జగదీష్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు గున్నాల సురేష్, ఎస్ కే ఖాన్, రామ్ శెట్టి ఉపేందర్ నాయుడు, వాగదాని రమేష్, బత్తుల ఉపేందర్, కన్నెగంటి రవి, బానోతు కృష్ణ, కన్నెగంటి కొండలు, ఆకుల ప్రసాద్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కోటీ పది లక్షల రూ.ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**–శుభోదయం పాల్గొన్న ఎమ్మెల్యే జారె**

**–కమ్యూనిటీ హాల్, సిమెంట్ రోడ్లకు శంకుస్థాపనలు**

దమ్మపేట, తెలంగాణ పత్రిక, ఆగష్టు 02

ఆదివారం దమ్మపేట మండల కేంద్రంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించి ముందస్తుగా ప్రతీ ఒక్కరిని పలకరిస్తూ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు తో కలిసి మొదటగా మార్కెట్ యార్డ్ బజార్ లోపల రామాలయ ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పంచాయతీ పాలకవర్గ సభ్యులతో గ్రామ పెద్దలతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. తదనంతరం ద్విచక్ర వాహనం నడుపుతూ వీధి వీధికి తిరుగుతూ సిమెంట్ రోడ్లకు శంకుస్థాపనలు చేసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలక వర్గ సభ్యులను ఉద్దేశించి మండల కేంద్రంను మరింత అందంగా తయారుచేసి పారిశుధ్య పనులు తదితర వాటి పై





పనుల జాప్యం కలగకుండా చూడాలి అన్నారు. ఆగష్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో జరగబోవు వేడుకలకు ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని ఆహ్వానించారు. తదనంతరం విలేఖరి దస్తగిరి నివాసానికి వెళ్ళి అనారోగ్యంతో ఉన్న వారి మాతృమూర్తి ని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, నాయకులు చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, గోపి, అత్తులూరి వెంకట రామారావు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వనమాల శ్రీనివాసరావు వసంత, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు, బత్తుల సాయి, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల రాంబాబు, చిన్నశెట్టి నాగలక్ష్మి, కాంగ్రెస్ కార్యకర్తలు వేముల శ్రీను, చక్రాల మల్లేశ్వరరావు పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143